teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 80 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 12 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు

**జులై 24 నుంచి ప్రారంభంకానున్న అసెంబ్లీ సమావేశాలు**



హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జులై 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదరావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమీక్షా సమావేశం కూడా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ లు, సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇక

మిగతా 2 లో




# వైద్యం పేరుతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

**కొన్ని ఆసుపత్రులపై నిత్యం ఫిర్యాదులే**

**తీరు మార్చుకోకపోతే సహించేదే లేదు**

**క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలు చేసితీరుతాం**

**ఆసుపత్రుల నాణ్యత ప్రమాణాలకు కమిటీలు ఏర్పాటు**

హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): వైద్యం పేరుతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహా పేర్కొన్నారు. కొన్ని ఆసుపత్రులపై నిత్యం ఫిర్యాదులు వస్తున్నాయని గుర్తు చేశారు. తీరు మార్చుకోకపోతే సహించేది లేదన్నారు. గురువారం ఆయన కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలతో సెక్రటేరియట్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో





రైతుల అభిప్రాయాల

## మేరకే రైతు భరోసా

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**

ఆదిలాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): రైతులందరితో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే రైతు భరోసాను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు. రైతు భరోసాపై ఆదిలాబాద్ జిల్లా రైతులతో అభిప్రాయ సేకరణ

మిగతా 2 లో



## అందుబాటులోకి వచ్చిన డీఎస్సీ పరీక్షల హాల్ టిక్కెట్లు

**రాష్ట్రంలో ఆగని అభ్యర్థుల ఆందోళనలు**

**వాయిదా వేసే ప్రసక్తే లేదంటున్న రాష్ట్ర ప్రభుత్వం**

**గందరగోళం మధ్య పరీక్ష నిర్వహణ..?**

హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డిఎస్సి రాసే అభ్యర్థులకు అలర్ట్. గురువారం సాయంత్రం నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. డీఎస్సీ హాల్ టికెట్లను %ఙఙ.ఎఎ్ట్రశీశ్రీవఎబ్.వశ్రీఖఅస్త్రుఖు.ష్ట్రశీజ.అఅ% వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొత్తం 11,062 పోస్టుల భర్తీకి ఈ ఏడాది ఫిబ్రవరి 29న ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మార్చి 4 నుంచి జూన్ 20 వరకు దరఖాస్తులను స్వీకరించిన విద్యాశాఖ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. సీబీటీ ఆధారిత పరీక్షను ఈ నెల 18 నుంచి నిర్వహించనున్నారు. డీఎస్సీ పరీక్షలు సీబీఆర్టీ విధానంలో రోజుకు

మిగతా 2 లో



పరీక్షలు

## పోస్ట్ పోన్ చేసే ప్రసక్తే లేదు

**మరోసారి క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పోటీ పరీక్షలు వాయిదా వేయాలంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు ఫలితం కనిపించేలా లేదు. పరీక్షలు వాయిదా వేసే ప్రసక్తే లేదని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు

మిగతా 2 లో

## అంగన్ వాడీ కేంద్రాల్లో ఇక నుంచి నర్సరీ క్లాస్లు

**ప్రారంభోత్సవానికి సీఎంని ఆహ్వానించిన మంత్రి సీతక్క**

**అమ్మ మాట- అంగన్ వాడీ బాట" పేరుతో వారం రోజుల స్పెషల్ డ్రైవ్**



హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): అంగన్ వాడీ కేంద్రాల్లో ఇక నుంచి నర్సరీ క్లాస్ లనూ బోధించనున్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి రావాలని సెక్రటేరియెట్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి సీతక్క ఇన్వైట్ చేశారు. సెక్రటేరియెట్ లో ఆమె మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీ, జిల్లా సంక్షేమ అధికారులు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్‌వాడీ

మిగతా 2 లో

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల సేవలు

**సర్వర్ డౌన్‌తో సాంకేతిక సమస్య**

**140 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల వద్ద బారులు తిరిన జనాలు**

**సాంకేతిక సమస్యతో క్రయవిక్రయదారుల ఇబ్బందులు**

**పునరుద్ధరనకు అధికారులు చర్యలు**






కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు

## కేటీఆర్ బహిరంగ లేఖ

10 సార్లు కేంద్రానికి లేఖలు.. రాష్ట్రానికి మొండి చెయ్యి

అవకాశాన్ని వినియోగించుకోవాలని బండికి కేటీఆర్ సూచన

తెలంగాణ బ్యూరో, జులై 11 (తీన్మార్ న్యూస్): కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. పదేళ్లుగా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చెయ్యి చూపారని

మిగతా 2 లో

మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్

## భర్తీపై సర్కార్ ఫోకస్

**అకడమిక్ ప్రారంభమయ్యేలోగా భర్తీకి ఆరోగ్యశాఖ ఆదేశాలు**



తెలంగాణ బ్యూరో, జులై 11 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీపై సర్కార్ ఫోకస్ పెట్టింది. అకడమిక్ ఇయర్ ప్రారంభమయ్యేలోగా అన్ని ఖాళీలను భర్తీ చేయాలని ఆరోగ్యశాఖను ఆదేశించింది. ఈ మేరకు 36 (8 కొత్త వాటితో కలిపి) ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని 607 ఖాళీల భర్తీకి పర్మిషన్ ఇచ్చింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. మొత్తం 34 డిపార్ట్‌మెంట్లలో ఖాళీలు ఉన్నాయి. అత్యధికంగా గైనకాలజీ విభాగంలో 90 పోస్టులు ఉండగా, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీలో కలిపి 85 పోస్టులకుపైగా వేకెన్సీ ఉన్నాయి. మిగిలిన డిపార్ట్‌మెంట్లలో తక్కువ పోస్టులు ఉన్నాయి. అకడమిక్ క్వాలిఫికేషన్‌లో వచ్చిన మార్కులు, కాంట్రాక్ట్ సర్వీస్ వెయిటేజీ ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## నీట్ పేపర్ లీకేజీ కేసు విచారణ జులై 18కి వాయిదా

**పిటిషనర్లకు చేరని ఎన్టీఏ దాఖలు చేసిన అఫిడవిట్లు**

న్యూ ఢిల్లీ, జులై 11 (తీన్మార్ న్యూస్): నీట్ యూజీ పేపర్ లీకేజీ కేసు గురువారం విచారణను జులై 18కి వాయిదా వేసింది సుప్రీంకోర్టు. కేంద్రం, ఎన్టీఏ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్లు ఇంకా పిటిషనర్లకు చేరలేదు. దీంతో విచారణ వాయిదా వేసింది చీఫ్ జస్టిస్ తో కూడిన బెంచ్. గత విచారణలో కేంద్ర ప్రభుత్వానికి, ఎన్టీఏ, సీబీఐలకు

మిగతా 2 లో



రాష్ట్రానికి ఏనుగు తరలింపుకు కర్నాటక

## అటవీ శాఖ ఆమోదం

**బోనాల ఉత్సవాల్లో అమ్మవారి అంబారీ ఊరేగింపు**

**ఏనుగు పోషణ అంశాలపై రాష్ట్ర అటవీ అధికారులకు ఆదేశాలు**

**రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వెల్లడి**

తెలంగాణ బ్యూరో, జులై 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో బోనాల ఉత్సవాల్లో అమ్మవారి అంబారీ ఊరేగింపుతో పాటు మొహర్రం పండుగ (బీబీ కా ఆలం అంబారీ ఊరేగింపు) నిమిత్తం తెలంగాణకు ఏనుగు (రూపవతి) ను తరలించేందుకు కర్నాటక అటవీ శాఖ ఆమోదం

మిగతా 2 లో



## రాష్ట్రంలో రాగల 5రోజులు మోస్తరు నుంచి భారీ వానలు

**హెచ్చరించిన వాతావరణ విభాగం**

హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల ఐదురోజులు పాటు మోస్తరు నుంచి భారీ వానలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్

మిగతా 2 లో



## ఫుడ్ సేఫ్టీ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం నిర్ణయం

**ఆహార సంస్థల విక్రయ కేంద్రాలపై నిఘా**

**ఫుడ్ సేఫ్టీలైసెన్సులు విధిగా పొందుటకు ఆదేశాలు**




హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ఫుడ్ సేఫ్టీ (ఆహార భద్రతా విభాగం) వ్యవస్థను సమూల ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు

మిగతా 2 లో

## వైద్యం పేరుతో వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దేందుకు కార్పొరేట్ ఆసుపత్రులు సహకరించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలు పెంచటానికి, విశ్వసనీయత, పారదర్శకత, జవాబుదారితనంతో కూడిన వైద్య సేవలను అందించడానికి వేర్వేరుగా కమిటీలను నియమించనున్నట్లు వెల్లడించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులకు తమ వంతు సహకారం అందించాల్సిందిగా మంత్రి కోరారు. ఇక ఆరోగ్యశ్రీ బకాయిలు త్వరగా విడుదల చేయాలని కార్పొరేట్ ఆస్పత్రుల యజమానులు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. గత 14 ఏళ్ల తర్వాత ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న చికిత్సలకు రివిజన్ ఆఫ్ రేట్స్ చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. అసంఖ్యాకంగా నెలకొల్పుతున్న ఆసుపత్రుల ఆగడాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆసుపత్రులు అపోలో, కిమ్స్, యశోద, కాంటినెంటల్, మెడికవర్ తదితర ఆసుపత్రుల యాజమాన్యాలు పాల్గొన్నాయి

## అందుబాటులోకి వచ్చిన డిఎస్సీ పరీక్షల హాల్ టిక్కెట్లు

**మొదటి పేజీ తరువాయి**

రెండు షిఫ్టుల్లో నిర్వహించనున్నారు.

డీఎస్సీ పరీక్షల షెడ్యూల్

మొదటి షిఫ్ట్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష జూలై 18న

జూలై 18న రెండవ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష

జూలై 19న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష

జూలై 20న %ూ+ు%, సెకండరీ గ్రేడ్ ఫిజికల్, స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు

జూలై 22 స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ పరీక్ష

జూలై 23న సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష

జూలై 24న స్కూల్ అసిస్టెంట్- బయోలాజికల్ సైన్స్ పరీక్ష

జూలై 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష

జూలై 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష

మరోవైపు డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలంటూ డీఎస్సీ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. ఇప్పటికే విద్యాశాఖను సీజ్ చేసి మంత్రులకు వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే షెడ్యూల్ ప్రకారమే డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేటి నుంచి వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లను అందుబాటులో తెచ్చారు. డీఎస్సీని అడ్డుకునేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే అన్నారు. కోచింగ్ సెంటర్ల యజమానులు తమ వ్యాపారం కోసం పరీక్షలను వాయిదా వేయాలని తనను సంప్రదించారని తెలిపారు. విద్యార్థుల మృతితో బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షలను వాయిదా వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

## రైతుల అభిప్రాయాల మేరకే రైతు భరోసా

**మొదటి పేజీ తరువాయి**

కార్యక్రమం గురువారం జరగగా భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ అందరి అభిప్రాయాలు తీసుకోవాలనే సదుద్దేశంతో ఉన్నామని చెప్పారు. రైతుకి సాయం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తరహాలో నాలుగు గోడల మధ్యనే నిర్ణయాలు తాము తీసుకోమరు. ప్రతి పైసా పేదలకు అందాలనేది తమ లక్ష్యమన్నారు. సన్నకారు రైతుల పథకాల రూపకల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పథకాలపై ప్రజల్లో చర్చించి అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు.

## పరీక్షలు పోస్ట్ పోన్ చేసే ప్రసక్తే లేదు

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అదే మాట చెప్పారు. ఉద్యమ నాయకుడిగా, విద్యార్థి నాయకుడిగా తాను మరోసారి క్లారిటీ ఇస్తున్నానని, పరీక్షలు పోస్ట్ పోన్ చేసే ప్రసక్తే లేదని చెప్పారు పొన్నం. పదే పదే పరీక్షలు వాయిదా వేసుకుంటూ పోతే జాబ్ క్యాలెండర్ కి అర్థమే ఉండదని అన్నారు మంత్రి పొన్నం. రాజకీయ పార్టీల ఉచ్చులో పడి అభ్యర్థులు తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దని ఆయన సూచించారు. గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని, పోస్ట్ లు భర్తీ చేయలేదని, ఇప్పుడు తాము ఆ పని చేస్తుంటే అడ్డంకులు సృష్టిస్తోందని మండిపడ్డారు. విద్యార్థుల కోసమే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని, వాయిదాలు లేకుండా పరీక్షలు జరిగితేనే వారికి ఉపయోగం ఉంటుందని, స్పష్టం చేశారు. అవసరమైతే సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాల ఉచ్చులో పడి మోసపోవద్దని విద్యార్థులకు సూచించారు మంత్రి పొన్నం. పోటీ పరీక్షలు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్లకు లాభం అని గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మంత్రి పొన్నం మాత్రం కోచింగ్ సెంటర్ల విషయాన్ని ప్రస్తావించలేదు. మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టినప్పుడు కూడా ప్రతిపక్షం అడ్డుకోవాలని చూసిందని, ఇప్పుడు ఉద్యోగాల భర్తీ విషయంలో కూడా అడ్డుపుల్ల వేయాలనుకుంటున్నారని ఆయన విమర్శించారు. టీజీపీఎస్సీ స్వయం ప్రతిపత్తిగల సంస్థ అని, ఆ సంస్థ అందర్నీ సంప్రదించే నిర్ణయాలు తీసుకుందని, అందులో మార్పులు ఉండబోవని చెప్పారు మంత్రి పొన్నం.

## ఫుడ్ సేఫ్టీ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

అందించేలా హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టళ్లు, వీధి ఆహార సంస్థల విక్రయ కేంద్రాలపై నిఘా పెంచుతోంది. ఈ క్రమంలో ఆరోగ్య తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలోని వైద్య, ఆరోగ్యశాఖ ఫుడ్ సేఫ్టీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ఇందుకు కొత్తగా 10 మొబైల్ ఫుడ్ ల్యాబ్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మొబైల్ ల్యాబ్స్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోజువారీగా సుమారు 200 ఫుడ్ సేఫ్టీ టెస్టులను నిర్వహించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 17 మంది ఫుడ్ సేఫ్టీ అధికారులను నియమించింది. తద్వారా ఆహార విక్రయ కేంద్రాలపై వరుస తనిఖీలు నిర్వహిస్తూ దేశంలోనే ఫుడ్ సేఫ్టీ నిబంధనలను అమలు చేయడంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. ఆహార పదార్థాలు సరఫరా చేసే, విక్రయించే సంస్థలు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీలైసెన్సు ను తీసుకోవాలనే నిబంధనలను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కఠినంగా అమలు చేస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోని బోర్డింగ్ హాస్టల్స్, క్యాంటీన్లతోపాటు హోటళ్లు, రెస్టారెంట్లు, వీధి ఆహార విక్రయ కేంద్రాల్లో వరుస తనిఖీలు నిర్వహిస్తోంది. తనిఖీల్లో భాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 387 హాస్టల్స్ పైన తనిఖీలు నిర్వహించి ఫుడ్ సేఫ్టీలైసెన్సులు విధిగా పొందాలని ఆదేశించింది. ఆహారాన్ని కల్తీ చేసే సంస్థలు లైసెన్సను రద్దు చేస్తూ కఠిన చర్యలకు ఉపక్రమిస్తోంది.

## రాష్ట్రానికి ఏనుగు తరలింపుకు కర్నాటక అటవీ శాఖ ఆమోదం

**మొదటి పేజీ తరువాయి**

తెలిపింది. మంత్రి కొండా సురేఖ కర్నాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో చర్చించి, ఏనుగు తరలింపుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. దీంతో కర్నాటక దావణగిరెలోని పాంచాచార్య మందిర ట్రస్టు నుంచి ఏనుగు తీసుకొచ్చేందుకు మార్గం సుగమమైందని మంత్రి బుధవారం ఓ పత్రిక ప్రకటనలో వెల్లడించారు. ఏనుగు తరలింపులో అటవీ చట్టాలను, జాగ్రత్తలను, అన్ని రకాల మార్గదర్శకాలను అనుసరిస్తామని కొండా సురేఖ తెలిపారు. ఏనుగు పోషణ, విశ్రాంతి తదితర అంశాలను తప్పకుండా పాటించాల్సిందిగా రాష్ట్ర అటవీ అధికారులను మంత్రి ఆదేశించారు.

# కుక్క కాటుకు రోజువారి కూలి మృతి

## కన్నాయి గూడెంలో విషాదం

## బేంబేలెత్తుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు



ములుగు, జులై 11 (తీన్మార్ న్యూస్): కుక్క కాటుకు రోజు వారి కూలి మృతిచెందిన ఘటనతో ములుగు జిల్లా ములుగు మండలంలోని కన్నాయిగూడెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెలితే.. కన్నాయిగూడెం గ్రామానికి చెందిన బండి నర్సయ్య వయసు 55సం, తండ్రి భీమయ్య అనే రోజూ వారి కూలి గత 2 నెలల క్రితం గ్రామంలో నిత్యావసర సరుకుల కోసం కిరాణం షాప్ కీ వెళ్తుండగా రోడ్డు మీద ఉన్న కుక్క హటాత్తుగా మీద పడి కరవడంతో పరుగులు పెట్టినప్పటికి వదలక బలంగా కరవడంతో దంతాలు దిగి ఇంజూరి కూడా ఐనట్లు సమాచారం. వీరు చెంచు కులానికి చెందిన నిరక్షరాష్యులు కావడంతో వారికీ తెలిసిన చెట్ల మందులను సేకరించి నాటు వైద్యంను నమ్ముకోగా ఇరుగు పొరుగు వాళ్ళ సూచనలతో రెండు ఇంజక్షన్ల వరకు అల్లోపతి వైద్యం కూడా చేపించుకున్నట్లుగా కుటుంబ సభ్యులు, స్థానికులు తెలియచేశారు. అనంతరం గ్రామంలోని సాదు కుక్క కావడంతో మంచి కుక్కే కదా అని వైదం నిర్లక్ష్యం చేసినట్లు తెలుస్తుంది. బుధవారం మధ్యాహ్నం (నిన్న) సమయంలో ఎప్పటిలాగే వ్యవసాయ కూలి పనికి వెళ్లడంతో దప్పికతో అక్కడి బురద నీరు ప్రాంతం అవ్వడంతో కొంత అశ్వస్థతకులోనై కుక్క లాగే ప్రవర్తిస్తుండడంతో పక్కనే ఉన్న కొంత మంది రైతులు గమనించి అక్కడి నుండి నర్సయ్యను ఊర్లోకి తీసుకచ్చి కుటుంబ సభ్యులకు కబురు చేసి అంబులెన్స్ సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. నర్సయ్యను వైద్యుల పరిశీలనలో ఉంచగా డాగ్ పాయిసన్ మెదడు వెళ్లడం జరిగిందని, ఎంత వైద్యం అందించిన కష్టమే అని చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో తిరిగి ఇంటికి తీసుకురావాల్సి వచ్చిందని దుఃఖంతో కుటుంబ సభ్యులు రోదించారు. ఒకవేళ మెరుగైనా వైద్యం అందించాలన్న స్తోమత లేకపోవడం గ్రామానికి రాత్రి సమయంలో





తీసుకురాగ ఉదయం కుక్క లాగే ప్రవర్తిస్తూ మరణించిన్నట్లు సమాచారం. ప్రస్తుతం నర్సయ్యకు భార్య ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఇన్నాళ్లు కుటుంబ పెద్ద అండతో గ్రామంలోనే ఏదో ఒక కూలి పని చేస్కుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇంటి పెద్ద కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. కాగా ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని ఎవరూ ఊహించలేదని, ఈ దీనమైన కుటుంబ పరిస్థితితుల దృశ్యా వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అక్కడి స్థానికులు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.



మా గ్రామంలో ఊర కుక్కల బేదధతో ప్రజలు రోజు భయాందోళనకు గురి అవుతున్నారు. గ్రామస్తులు రోజూ వ్యసాయం పనులకు వెళ్ళే వాళ్ళే ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అయితే బడి పిల్లలను పాఠశాలకు పంపాలంటే భయపడుతున్నారు. ఎక్కడికక్కడ కుక్కలు రోడ్ల పై స్వైరవిహారం చేస్తూ ఎదురు వచ్చే పశువుల, గేదెలను, మనుషులను కూడ కరవడం జరుగుతున్నది. ఇలాంటి కుక్కల నివారణ కోసం అధికారులు తగు చర్యలు తీసుకోని కుక్కల భారీ నుండి గ్రామ ప్రజలను కాపాడాలని ప్రభుత్వన్ని కోరుతున్నాము.

**- పావురాలు బిక్షపతి గ్రామ పెద్దలు**

### నర్సయ్య ఇలా చనిపోవడం బాధాకరం



నర్సయ్య రోజూ వారి వ్యవసాయ కూలిగా మరియు బయట పనులకు వెళ్లే వాడు. గతంలో గ్రామంలోని పశువులు గొడ్లు బర్లు కాసాడు. ఆరోగ్యం సహకరించక పోవడంతో ప్రస్తుతం ఎవరికో ఒకరికి ఊర్లో కూలి పనికి వెళ్లి జీవనం కొనసాగిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇంటి పెద్ద కోల్పోవడం వారి కుటుంబానికి తీరని బాధని తెచ్చిపెట్టింది. ఆర్థికంగా వారికీ ఏమి లేదు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి.

**- జంగిలి రఘు గ్రామ పెద్దలు'**

## అంగన్ వాడీ కేంద్రాల్లో ఇక నుంచి నర్సరీ క్లాస్లు

**మొదటి పేజీ తరువాయి**

కేంద్రాలు, మహిళా భద్రత, దత్తత, చైల్డ్ కేర్ వంటి అంశాలపై చర్చించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా "అమ్మ మాట- అంగన్ వాడీ బాట" పేరుతో ఈ నెల 15 నుంచి వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో అందుతున్న సరుకులు, సేవల నాణ్యతను పెంచాలని అధికారులకు సూచించారు. నాసిరకం కోడిగుడ్లు, పాల ప్యాకెట్లు సరఫరా చేస్తున్న చోట జిల్లాస్థాయి, క్షేత్రస్థాయి అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు అంగన్ వాడీలను విజిట్ చేసి నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.



### పోషకాహారం అందించడమే లక్ష్యం

రాష్ట్రంలోని పేద పిల్లలకు పోషకాహారం, విద్య, భద్రత అందించడమే లక్ష్యంగా అంగన్ వాడీ కేంద్రాలు పని చేయాలని అధికారులకు మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సరైన ఆహారం అందించకపోతే తల్లి, పిల్లలకు దీర్ఘకాలిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అందుకే పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంగన్ వాడీ చిన్నారులకు త్వరలో యూనిఫాంలు అందజేస్తామని చెప్పారు. పిల్లల దత్తత ప్రక్రియను సులభతరం చేసినట్టు వెల్లడించారు. నిబంధనలకు అనుగుణంగా పిల్లలను త్వరితగతిన దత్తత తీసుకునేలా సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఈ విషయం ప్రజలకు చేరే విధంగా ప్రచార కార్యక్రమాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. మహిళలు, చిన్నారులపై దాడులు, అఘాయిత్యాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సీతక్క స్పష్టం చేశారు. సమావేశంలో యునిసెఫ్ సౌజన్యంతో రూపొందించిన న్యూట్రీషియన్ ఛాంపియన్ పుస్తకాన్ని, న్యూట్రీషియన్ కిట్లను ఆమె ఆవిష్కరించారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ

**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకురావాలని కోరారు. 10 సార్లు కేంద్రానికి లేఖలు, కేంద్రమంత్రులకు స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఈ సారి అయినా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తెప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని బండికి కేటీఆర్ సూచించారు. పవర్ లూమ్ క్లస్టర్ వస్తే ఇక్కడి నేతన్నల కష్టాలు తీరుతాయని తెలిపారు. నేతన్నలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణ ప్రజలు ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న మీ మాటలు నమ్మి మిమ్మల్ని గెలిపించారని, కానీ గత ఐదేళ్లలో కరీంనగర్‌కు గానీ సిరిసిల్ల నేతన్నలకు గానీ బండి సంజయ్ పదవీకాలంలో జరిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ఎంపీలు మాత్రం తమ ప్రాంత ప్రయోజనాల కోసం కేంద్రంతో పోరాటం చేసి తమ ప్రాంతాలకు నిధులను, పరిశ్రమలను తరలించుకుపోతున్నారనితెలిపారు. కనుక తెలంగాణ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మన ప్రాంత ప్రయోజనాల కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్‌లో కచ్చితంగా సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్ ప్రకటన చేయిస్తారని భావిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో రాగల 5రోజులు మోస్తరు నుంచి భారీ వానలు



**మొదటి పేజీ తరువాయి**

జిల్లాతో పాటు నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఉత్తర తెలంగాణలోని పలుచోట్ల భారీ వర్షాలు పడుతాయని.. మరికొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను ప్రకటించింది.

## రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు

**మొదటి పేజీ తరువాయి**

జులై 24 నుంచే బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 23 న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. దానికి అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్ కూడా ఉండనుంది. ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రస్తావించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రైతు భరోసా విధివిధానాల ఖరారు కోసం ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ జిల్లాలలో పర్యటిస్తోంది. ఈ కమిటీ సేకరించిన వివరాలపై అసెంబ్లీలో చర్చలు జరపనున్నారు. అలాగే పూర్తిస్థాయి బడ్జెట్ ను అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశం కూడా ఉంది. జాబ్ క్యాలెండర్ ను సైతం ఈ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల సేవలు

హైదరాబాద్, జులై 11 (తీన్మార్ న్యూస్): సర్వర్ డౌన్ కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల సేవలు నిలిచిపోయాయి. ఇండ్లు, ప్లాట్ల క్రయ విక్రయాల కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారు ఉదయం నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద గంటల తరబడి వేచి చూస్తున్నారు. సాంకేతిక సమస్య ఏర్పడిందని అధికారులు చెబుతువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 140 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం నుంచి క్రయ విక్రయదారులు పడిగాపులుకాశారు. ప్రతిరోజూ రాష్ట్రవ్యాప్తంగా ఐదు వేల నుంచి ఏడు వేల రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. వీటి ద్వారా నిత్యం 60 నుంచి 70 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన వాళ్లలో సీనియర్ సిటిజన్లు, పిల్లా పాపలతో వచ్చిన మహిళలు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజుల తర్వాత ఈ తరహా సాంకేతిక సమస్య ఏర్పడటం గమనార్హం. దానిని పునరుద్ధరించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు.

## నీట్ పేపర్ లీకేజీ కేసు విచారణ జులై 18కి వాయిదా

**మొదటి పేజీ తరువాయి**

నోటీసులిచ్చింది అత్యున్నత న్యాయస్థానం. దీంతో నీట్ యూజీ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ లిమిటెడ్ గా జరిగిందని బుధవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది కేంద్రప్రభుత్వం. ఐఐటీ మద్రాస్ ఇచ్చిన నివేదికలో ఏ అభ్యర్థులకు అసాధారణ మార్కులు రాలేవని తెలిపింది. ఇప్పటికే నీట్ పేపర్ లీకేజీలో 11 మందిని అరెస్ట్ చేశామని నీట్ యూజీ కౌన్సిలింగ్ జులై మూడో వారంలో ప్రారంభిస్తామని అఫిడవిట్ లో తెలిపింది కేంద్రం. దీనిపై విచారించిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# డేంజర్ సిగ్నల్స్....

ఈ రోజు గట్టెక్కితే చాలు అనేదే ప్రలోభం అంటే. అందువల్ల అనేక ప్రలోభాలకు ప్రజలను గురి చేస్తుంటారు నాయకులు. ప్రజలు నిశితంగా గమనించాల్సింది హామీలు అమలు చేయదగినవా అనేది. ఇది చాలా ముఖ్యం. అమలు చేయదగిన హామీలను నమ్మవచ్చు. అలాంటి హామీలను నమ్మటానికి తాయిలాలు అవసరం లేదు. ప్రతి మనిషికీ విచక్షణ ఉంటుంది. ప్రతి మనిషికీ అర్థం అవుతుంది ఎవరు ఏం చెప్తున్నారు, వారి ఉద్దేశాలు ఏమిటి అనేది. గతంలో ఏం చెప్పారు, ఎంతమేరకు చేశారనేది ప్రతి మనిషీ బేరీజు వేసుకోగలడు. అయితే ప్రలోభాల ముందు మనిషి విచక్షణా జ్ఞానం బలహీనపడే ప్రమాదం ఉన్నది.కర్ణాటకలో వరసగా ప్రభుత్వం పన్నులు పెంచుతూ పోతుంది. ఇది తెలుగు రాష్ట్రాలకు డేంజర్ సిగ్నల్స్ పంపుతుంది. కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికలు అయిన తర్వాత తమ ఖజానాను నింపుకునేందుకు అనేక రకాలుగా పన్నులు పెంచుతూ వస్తుంది. ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ఆ మాత్రం పన్నులు పెంచకపోతే రాబడి ఎక్కడి నుంచి వస్తుందని కర్ణాటక పాలకులు ప్రశ్నిస్తున్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నా, ఇచ్చిన హామీలను ప్రజలకు అందించాలన్నా ఖచ్చితంగా ప్రజలపై భారం వెూపాల్సిందేనన్నది కన్నడ పాలకుల వాదన. ఇందుకు సహకరించాలని కూడా ప్రజలకు కర్ణాటక ప్రభుత్వం కోరుతుంది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఇచ్చి అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు వీటిని అమలు చేయాలంటే ఎడా పెడా పన్నులను పెంచుతూ పోతుంది. తాజాగా పెట్రోలు, డీజిల్ పై అమ్మకపు పన్ను ను పెంచింది. పెట్రోలు ధరపై మూడు రూపాయలు, డీజిల్ ధరపై లీటరకు 3.02 రూపాయలు పెంచుతూ కర్ణాటక సర్కార్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పెంచిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. దీనివల్ల ఖజానాకు 2,800 కోట్ల రాబడి సమకూరుతుందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఉచిత విద్యుత్తును అమలు చేయడానిక విద్యుత్తు ఛార్జీలను పెంచింది. మద్యం ధరలను కూడా విపరీతంగా పెంచింది. దేశీయ లిక్కర్ పై అదనపు ఎక్సైజ్ డ్యూటీ 20 శాతాన్ని పెంచారు. ఇక ఆదాయం వచ్చే అన్ని మార్గాలను వెతుక్కుంటూ కన్నడ సర్కార్ ధరలను పెంచుతూ వెళుతుంది. ఇప్పుడు తెలంగాణలోనూ ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటే ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్రజలపై భారం మోపక తప్పని పరిస్థితి అంటున్నారు ఆర్థిక నిపుణులు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చింది. వీటిని అమలు చేయాలంటే వేల కోట్ల రూపాయలు అవసరమవుతాయి. ఇక మద్యం ధరలను పెంచుతారన్న ప్రచారం జరుగుతుంది. అలాగే ఆదాయం పెరిగే మార్గాలపై ఆర్థిక శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క ఇటీవల వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. అందులో ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ వంటి శాఖల అధికారులు ఉన్నారు. దీంతో ఇక్కడ కూడా ఆ శాఖలకు సంబంధించిన క్రయ విక్రయాల్లో పన్నులు పెంచే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అయితే స్థానిక సంస్థలు ఉండటంతో ఇప్పుడు చేస్తారా? తర్వాత చేస్తారా? అన్నది తెలియదు కానీ.. పన్నులు పెంచడమయితే గ్యారంటీ అని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇందుకు అతీతం కాకపోవచ్చు. ఎందుకంటే అక్కడ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ తో సక్సెస్ సాధించింది. ప్రజలు కూటమికి పట్టం కట్టారు. అయితే ఏపీలో ప్రభుత్వం ఏర్పడి పది రోజులు కూడా కాలేదు. కానీ రానున్న రోజుల్లో కొన్ని ధరలు పెరిగే అవకాశాలను కొట్టిపారేయలేమంటున్నారు ఉన్నతాధికారులు. ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఖచ్చితంగా ప్రజలపై భారం మోపాల్సిందే. అంతే తప్ప ఇప్పటికిప్పుడు సంపద సృష్టి సాధ్యం కాదు. అయితే కర్ణాటక, తెలంగాణ కంటే ఏపీకి ఒక విషయంలో అనుకూలత ఉంది. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అక్కడ కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవచ్చు. ఇకపోతే ఉచితాలు ఇస్తామని చెప్తారు మన నాయకులు. ఉచితాలు ఎంత కాలం ఇవ్వగలదు ఏ ప్రభుత్వమైనా? ప్రజలు ఎప్పుడూ ఉచితంగా వసతులు కల్పించమని అడగరు.కొన్ని సేవలు ఉచితంగా కల్పించట మనేది సంక్షేమానికి కట్టుబడి ఉన్న రాజ్యాంగంగా ప్రభుత్వాలు వాటంతట అవే ఏర్పాటు చేస్తుంటాయి.ఉదాహరణకు ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలని కోరుకునే వారుంటారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన ఉచితంగా అందించాలని కూడా కోరుకుంటారు కొన్నివర్గాల వారు. మన దేశంలో ఉన్న విచిత్రం ఏమంటే ప్రాథమిక విద్యకు ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తాం; అదే ఉన్నత విద్యకు ప్రభుత్వ వ్యవస్థల వైపు చూస్తాం. ఉదాహరణకు గవర్నమెంటు కాలేజీలో డాక్టరు కోర్స్, ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశం పొందటం ప్రతిష్టాత్మకం. అదే ఎల్కేజీ దగ్గరి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రైవేటు బడుల్లో చదవటం కోరుకుంటాం. ప్రభుత్వ బడుల్లో పరిస్థితిని మెరుగుపరిచే కార్యక్రమాన్ని మధ్యతరగతుల వారు పెద్దగా అభినందించరు. ఎందుకంటే వాళ్ల పిల్లలు ఆ బడులకు పోరు గనుక. ఈ దమన నీతి నుంచి మనిషి బయటపడాలి. మెరుగైన వైద్యం, మెరుగైన విద్య మౌలిక వసతుల కల్పనలో భాగంగా, అభివృద్ధి కార్యక్రమం గానే చూడాలి. ఎక్కువ మంది ప్రజలు మెరుగైన రవాణా సౌకర్యం కావాలనుకుంటారు కానీ, డొక్కు బస్సుల్లో గుంతల రోడ్లలో ఉచిత ప్రయాణం కోరుకోరు. ఇట్లాంటి హామీలను ప్రజలే తిరస్కరించాలి. ఇక్కడే ఓటరు విజ్ఞత తెలిసేది.ఇప్పుడు గనక మనం నోరు తెరవకపోతే వచ్చే ఐదేండ్లు ఐదు వేళ్లతో నోరు మూసుకోవాల్సిందే. ఇక్కడ ఏది కోరుకోవాలి? నోరెత్తి అడిగే స్వేచ్ఛా లేక నోరు మూసుకొని మౌనంగా ఉండే దౌర్భల్యమా? మనం స్వేచ్ఛను పరిరక్షించుకోవాలంటే మన ఓటును అమ్ముకోకూడదు. ప్రలోభం ఎంతటి బలమైనదైనా కూడా. ఓటుకు 500 ఇచ్చారను కుందాం. అంటేఏడాదికి వంద. అదేనా మన ఓటు విలువ? అసలు మన ఓటుకు ఇంత అని విలువ కట్టగలమా?కానీ ఏపీలో టీడీపీ వల్లనే దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం మనుగడ సాగిస్తుండటంతో కేంద్ర సహకారం లభిస్తుందని ఇప్పుడిప్పుడే పన్నుల భారం ఉండదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మొత్తం మీద మూడు రాష్ట్రాల్లో ముందు ముందు ఎన్నెన్ని రకాలపన్నులు వేస్తారో? ఏమేమి నిర్ణయాలు వెలువడుతాయోనన్న భయం ఇప్పుడు ప్రజలకు పట్టుకుంది.

# డాటా ఎంట్రీ పరీక్షకు 20 మంది అభ్యర్థులు హాజరు

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

గోవిందరావు పేట, జులై 11 (తీన్మార్ న్యూస్): గురువారం గోవిందరావుపేట మండలం పస్రా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల నియామకానికి ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాంను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ను పరిశీలించి, అభ్యర్థుల అప్లికేషన్ అక్నాలెడ్జ్మెంట్ కార్డ్, ఫోటో గుర్తింపు కార్డును పరిశీలించి ఫోటో, వేలిముద్రలను తీసుకొని పరిక్షలకు అనుమతించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రోజు 24 మంది అభ్యర్థులకు టైపింగ్ స్కిల్ టెస్ట్ నిర్వహించడం జరుతుందని, 20 మినిట్స్ టైపింగ్ టెస్ట్ లో టైపింగ్ అక్యురసీ తో పాటుగా కి డిప్రెషన్ పర్ మినిట్ ని కొలమానంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. డాక్టర్ చరణ్, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ సిబ్బంది ఆధ్వర్యంలో



టెస్ట్ నిర్వహించబడుతుందని ప్రతి ఒక్క క్యాండిడేట్ టైపింగ్ టెస్ట్ రిజల్ట్ ని తనకు చూపించి తన సంతకాన్ని తీసుకున్న తర్వాత నే బయటకి పంపించడం జరుగునని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు కేటాంచిన 13,14, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలకు హజరు కావాల్సిందిగా కలెక్టర్ కోరారు. అనంతరం రాఘవ పట్నం గ్రామ సమీపంలోనీ వంతెనను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ కే. సత్య పాల్ రెడ్డి, పంచాయతి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఈ డి ఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీ మొక్కలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ



తాడ్వాయి, జులై 11 (తీన్మార్ న్యూస్): ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీ మొక్కలను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ పరిశీలించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ తాడ్వాయి మండలం నర్లాపూర్ గ్రామంలోని చింతల్ క్రాస్ వద్ద ఉన్నా ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిబ్బందితో మాట్లాడుతూ మొక్కల స్థాయి చూసి ఎలాంటి ప్రదేశాల్లో ప్లాంటేషన్ చేయాలో సూచించారు. జంపన్న వాగు, రెడ్డిగూడెం ప్రాంతాలలో ప్లాంటేషన్ చేయాలని, రైతులకు ఒక్కొక్కరికి 5 మామిడి మొక్కను అందించి పొలం గట్లపై ప్లానిటేషన్ చేసే విధంగా తగు సలహాలు సూచనలు చేయాలని, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల ఎంపీడీవో సుమన వాణి, తహసిల్దార్ రవీందర్, ఎంపీ ఓ శ్రీధర్ రావు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీఏ లోకి మార్చాలని వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నాగర్ కర్నూల్, జులై 11 (తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లాలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా :బండా ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు నూకం వెంకటయ్య ఆధ్వర్యంలో జడ్పీ మైదానంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్ల సత్తయ్య పాల్గొని వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బల్ల సత్తయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, జులై 15 నుండి 27 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ అధికారుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు సమర్పించడానికి నిర్ణయించామని తెలిపారు. అభయ హస్తంలో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15వ తేదీ 19 2 2009 ముదిరాజ్ /ముత్త రాశి/ తేనుగోళ్లు బీసీడీ నుండి బీసీఏ పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బిసిఏ లో మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఎస్ఎల్పి 11/10/ 2022 రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున తెలంగాణ బీసీ కమిషన్కు తగిన ఆదేశాలు జారీ చేసి,పై హామీని అమలు చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు ప్రతి సంవత్సరానికి వెయ్యి కోట్ల నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. జి. ఓ. ఎం. ఎస్. నెం. 98, 22 1 1964 రిక్రూట్మెంట్ జి. ఓ. ఎం. ఎస్. నెం. 6 జీవోల ప్రకారము చెరువు ,కుంటల మత్స్య సంపదపై తెలుగు, ముత్తరాజుల,బెస్త,గంగపుత్ర



మరియు గూండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధముగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, డిఎఫ్సిఎస్ చైర్మన్ వాకిటి ఆంజనేయులు, నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు నూకం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సందు యాదగిరి, కార్యనిర్వాహణ కార్యదర్శి ఎర్రవోలు మహేష్, డైరెక్టర్స్ కేసారపు వెంకటయ్య, గౌడుగు బాలచందర్, తిమ్మాజిపేట మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి లక్ష్మణ్, కొడిపర్తి సొసైటీ అధ్యక్షులు కృష్ణయ్య, వెల్దండ వెంకటేష్,సొసైటీ అధ్యక్షులు శోభన్, రాజు కనుకు, శివ, కొండమోని రాజు, శంకర్, సైదులు , ఎర్రమోని శివయ్య, కుమ్మెర సొసైటీ మాజీ అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు గూళ్ళ చెన్నకేశవులు, వెన్న చర్ల రాములు, శంకర్, జాజాల రాములు, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



ములుగు,జులై 11 (తీన్మార్ న్యూస్): గురువారం ములుగు మండలం అంకన్నగూడెం గ్రామంలో చెంచు రాజేందర్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తన వంతుగా 2000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి స్వామి రావు కుమార్ లక్ష్మీనారాయణ సదానందం బిక్షపతి అజ్మీరా నారాయణ మరియు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు మరియు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో జాటోతో రాందన్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మ శాంతించాలని మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ వారి కుటుంబాన్ని ఓదార్చారు.

# మృతిచెందిన ఏస్ఐ భార్యకు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వాలి

## బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుల డిమాండ్

హన్మకొండ, జులై 11 (తీన్మార్ న్యూస్): ఇటీవల పైఅధికారాల ఒత్తిడి కారణంగా మరణించిన నల్లబెల్లి మండలం, నారక్కపేట గ్రామంలో పుట్టి, ఉద్యోగ రీత్యా అశ్వారావుపేటలో ఎస్ఐగా విధులు నిర్వహించిన శ్రీరాముల శ్రీను భార్యకు గ్రూప్ స్థాయి ఉద్యోగం ఇవ్వాలని గురువారం నర్సంపేటలోని నిర్వహించిన సమావేశంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మారం స్వరూపలతో పాటు మిత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వడం సహజమే అయిన గౌరవప్రదమైన గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇచ్చి, అణగారిన వర్గాలను వారికి న్యాయం చేయాలని, శ్రీను బ్రతికి ఉంటే ఇంకా ఉన్నత పదవులు పొందే వాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక



వేత్త శరత్ షమర్, సింగర్ యోచన, మహేందర్, పంతంగి భాస్కర్, మారం స్వరూపలతో పాటు మిత్రులు పాల్గొన్నారు.

# మదనాపురం మార్కెట్ భూములు కబ్జా

- భూములకు కాపాడే దిక్కెవరు
- అధికారుల అండదండలు పుష్కలంగా
- మండలంలో రెచ్చిపోతున్న భూ మాఫియా
- లొంగిపోయి చేయి చాచినా మార్కెట్ అధికారులు
- కబ్జా చేసి విక్రయిస్తున్నారు మండల ప్రజలు
- సొంత కంచెనే మేసేసినా స్థానిక మార్కెట్ అధికారులు
- కబ్జాదారులకు స్థానిక లీడర్ల సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపణలు
- దేవరకద్ర ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మార్కెట్ భూములు కాపాడాలి - మేధావులు ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్




మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 11(తీన్మార్ న్యూస్): రోజురోజుకి భూముల ధరలు ఏకంగా ఆకాశాన్ని తాకుతున్నాయి. ఎప్పటికైనా భూమి విలువ పెరుగుతుంది కానీ తగ్గదు అని తెలుసుకున్న కబ్జా భూ మాఫియా భూములపైన కన్ను వేశారని, ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో 100 ఎకరాల వ్యవసాయ మార్కెట్ భూములను కబ్జా చేస్తున్న సంబంధిత మార్కెట్ అధికారులు సిబ్బంది పట్టించుకోవడంలేదని వెనుకడుగు వేస్తున్నారని ఆరోపించారు. కబ్జా కోర్లకు మార్కెట్ అధికారులు పూర్తిగా సహకరిస్తున్నారని వారితో చేయి కలపడం వలనే ఈ తంతంగా అంతా నడుస్తుందని స్థానిక మండల ప్రజలే ఆరోపణలు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారు. అసలు ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ అధికారులది కదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు??. ఒకవేళ తెలిసినా కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారా? అని ఆశ్చర్యపోతున్నారు. ముడుపులు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ వారి పని తీరుపై లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు బడా బాబులు, నాయకులతో చేతులు కలిపే ఈ తంతు నడిపిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయని, కొందరు అక్రమార్కులు సులభంగా డబ్బులు సంపాదించాలి అనే ఆలోచనలతో ఖాళీగా ఉన్న భూములపై కన్నేస్తున్నారు.కబ్జా చేసి విక్రయిస్తున్నారు. అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతోనే అక్రమార్కులు కబ్జాలు చేస్తూ రెచ్చిపోతున్నారని చెబుతున్నారు. వారి కబ్జాలకు ఏ మాత్రం అడ్డూ,






అదుపు లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ వనపర్తి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వ్యవసాయ మార్కెట్ భూమిని కబ్జా నుండి విముక్తి చేసి ప్రజా అవసరాలకు వినియోగించాలని మండల ప్రజలు ప్రతిపక్ష పార్టీలు కోరుతున్నారు.

# వైజ్ఞానిక యుగంలో అజ్ఞాన ధోరణులు



మనం ఇప్పుడు ఆధునిక యుగంలో జీవిస్తున్నాం ఇదే మనిషి ప్రాచీన కాలంన జంతుదశలో ఉండి జంతు అలవాట్లతో బతికి, తన మేధా సంపత్తితో ఆలోచించి, పరిశోధించి, ప్రశ్నించి, ప్రకృతి సంఘటనలను పరిశీలించి వాటికి కారణాలు కనుగొని మెల్లమెల్లగా ఇప్పటి ఆధునిక యుగంలోకి ప్రవేశించాడు. క్రమక్రమంగా మార్పు వచ్చింది. మొట్టమొదట రెండు కాళ్లతో రెండు చేతులతో నడిచిన మనిషి, క్రమక్రమంగా రెండు కాళ్లతో నడవడం ప్రారంభించాడు. అప్పటినుండి మనిషి ఆకారమే మారిపోయింది. నిటారుగా నిలబడి, నడవడం మొదలు పెట్టాడు. క్రమ క్రమంగా నాగరికడిగా అయినను, మనిషి దౌర్భాగ్యమో, ఆలోచించలేని తనము వల్లనో అప్పటి మూఢాచారాలు దుష్ట సంప్రదాయాలు దురాచారాలు ఇప్పటికింకా కొనసాగుతూనే ఉన్నవి. ఇదే మన దేశం వైజ్ఞానికంగా అభివృద్ధి చెందకపోవడానికి పెద్ద అడ్డంకిగా మారింది. మనిషి ఇంకా అజ్ఞానం అమాయకత్వంలోనే ఉండడం నిజంగా ఈ దేశం అధమ స్థాయిలో ఉండటానికి కారణం అవుతున్నది. మనిషిజంతు దశ నుండి పరిణామం చెందుతూ వచ్చి తెలివిగల మనిషిగా రూపొంది కేవలం రెండు లక్షల సంవత్సరాలు మాత్రమే. అప్పుడు అతనికి అందుబాటులో ఉన్న పరికరాల ద్వారా వేటాడటం, వ్యవసాయం చేయడం మన ఇవన్నీ పరిణామ క్రమంలో వచ్చినవే. ఆనాటి నాగరికత తెలుపుటకు అతడు వాడిన వస్తు సముదాయము, భూగర్భంలో దొరికిన ఆనవాళ్లే సాక్ష్యం

ప్రాచీన శిలాయుగం అని చెప్పుకుంటున్న కాలాన ఆహార సంపాదనకు తనను తాను రక్షించుకొనుటకు రాతి పనిముట్లను ఉపయోగించేవాడు జంతువులను పక్షులను నీటిలో ఉన్న చేపలను వేటాడుతూ పండ్లు సేకరిస్తూ జంతువుల జీవనం సాగించాడు. మధ్య శిలాయుగం అని చెప్పుకుంటున్న కాలంలో మనిషి యొక్క ఆలోచన పెరిగింది. కళలు ప్రారంభమైనవి. నిప్పు కనుగొన్నాడు. నిప్పుపై వండిన మాంసం తినడం ప్రారంభించాడు. మనుషులు తెగలు తెగలుగా జీవనం ప్రారంభించారు. నవీన శిలాయుగం మనిషి ఆహార అన్వేషణ దశ నుండి ఆహార ఉత్పత్తి దశకు చేరాడు. వేట జీవితం నుండి వ్యవసాయ జీవితానికి మారాడు. గొర్రెల్ని, మేకల్ని మచ్చిక చేసుకున్నాడు. నదుల పక్కన స్థిర నివాసాలు ఏర్పరచుకున్నాడు. చక్రాన్ని కనుగొని కుండలు తయారు చేశాడు. కంచు యుగం అనబడే కాలంలో ప్రధానంగా రాగి, తగరం మిశ్రమం తో కంచును తయారుచేసి బల్లేలకు, గొడ్డళ్ళకు ఉపయోగించాడు. కలప, రాతి పనిముట్లు వాడుకలో ఉన్నాయి.

ఇనుప యుగం అని చెప్పబడుతున్న ఈ కాలంలో ప్రపంచ దేశాల్లో ప్రవేశించింది. ఈ విధంగా మనిషి క్రమానుగతంగా అభివృద్ధి పదంలో ప్రయాణిస్తూ క్రీస్తు శకం 18వ శతాబ్దం నుండి వైజ్ఞానిక పరిశోధనలు అధికమయ్యాయి. రసాయనిక, వైద్య, వ్యవసాయ, సాంకేతికత, భౌతిక, జీవ పరిశోధనా సంస్థలు ప్రారంభమయ్యాయి. అందరకు విద్య, విజ్ఞాన శాస్త్ర బోధన ముందంజ వేసింది. మతశాస్త్రాలు నిరుపయోగమై, వెనుకడుగు వేసాయి. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి ఏ ఒక్క రోజు వందల సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కాదు. ఏ దైవ ప్రమేయము వల్ల జరిగింది కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడికక్కడ మతం పుట్టుకొచ్చింది అందుకే ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఒకే భాష,ఒకే మతం, ఒకే కులం లేదు. ఆఫ్రికాలో పురుడు పోసుకున్న మనిషి ప్రపంచమంతటా వలసలుగా వెళ్లిన సందర్భంలో అక్కడి వాతావరణం బట్టి మతాలు కులాలు కొట్టుకొచ్చాయి. ఏ మతంలో ప్రపంచవ్యాప్తంగా ఏ మతంలోనూ వారికి సైన్సు జ్ఞానం అందలేదు కేవలం ఊహా జ్ఞానం వల్లనే ఈ ప్రకృతిని పరిసరాలను విశ్వాన్ని ఊహించగలిగారు. ప్రాచీన బాబిలోనియన్లు భూమి గుల్ల పర్వతం అని భావించారు. ఈజిప్షియన్లు భూమి వెల్లకిలా పరుండిన దైవమని విశ్వసించారు. హిందూ విశ్వాసం ప్రకారం పాల సముద్రము ఉంటుంది. దానిపై పాము అయిన ఆదిశేషువు ఉంటుంది. ఆదిశేషువుపై కూర్మం ఉంటుంది. కూర్మంపై ఏనుగులు ఉంటాయి. అవి భూమిని భరిస్తుంటాయి. కూర్మం శ్రీ మహావిష్ణువు ద్వితీయ అవతారం. మత గ్రంథాలన్నీ కట్టుకథలతో పిట్టకథలతో ఊహాత్మక సంఘటనలతో అల్లబడినవి. మత గ్రంథాలన్ని కల్పితాలే. ఇందులో రాసిన కథలన్నీ జరిగినవి కావు. అవన్నీ మతాలను స్థిరీకరించడానికి పుట్టిన కల్పించిన కథలే కాబట్టి వాటిని విశ్వసించి, అందులో ఉన్న పాత్రలన్నీ దైవాంశ సంభూతులని అనుకోకూడదు. కొన్ని కథలు నిజమే అనుకున్నా వారంతా కూడా మనుషులే, కానీ దేవతలు దయ్యాలు రాక్షసులు ఈ భూమ్మీద ఇంతవరకు పుట్టలేదు.



**అడియాల శంకర్..**
**అధ్యక్షులు**
**తెలంగాణ హేతువాద సంఘం**
**7093062745.**

**నేటి వైజ్ఞానిక యుగములో అజ్ఞాన ధోరణులా?**

విదేశీయులు మతాలను పక్కనపెట్టి వైజ్ఞానిక విషయాలపై శ్రద్ధ తీసుకొని అనేక ఆవిష్కరణలు చేస్తుంటే మనం మాత్రం మత గ్రంథాల్లోని కథలను మళ్లీమళ్లీ ప్రజలకు చూపిస్తూ వారిని ఇంకా మూఢత్వంలోనే ఉంచుతున్నాము. విదేశీయులు చంద్రమండలం వైపు వెళ్లారు. త్వరలో అంగారక గ్రహానికి కూడా వెళతారు ఇప్పుడు మనిషి ఆకాశంలో విహరిస్తున్నాడు. నీటి లోపలి భాగానికి వెళ్లి పరిశోధనలు చేస్తున్నాడు. కలలోనైనా అసాధ్యం అనుకున్న పనులను సుసాధ్యం చేసి చూపిస్తున్నాడు. ఇదంతా విదేశీయుల వైజ్ఞానిక ఆవిష్కరణ. మనం ఇంకా కులాల కుళ్లు, మతాల పిచ్చి, మత్తులోనే ఇంకా జోగుతున్నాం. ప్రస్తుతం మనం సైన్స్ లేనిది క్షణకాలం జీవించలేని పరిస్థితి ఉంది. గాలి నీరు ఉష్ణోగ్రత వీటినీ సమర్థవంతంగా ఉపయోగించాలంటే సైన్సు వాళ్ళనే సాధ్యం దేవుడిని నమ్మేవారు సైన్స్ ఉపయోగించుకుని తమ మూఢత్వాన్ని ప్రజల్లో విరివిగా ప్రచారం చేస్తున్నారు. ఇదే మన దేశం అధమ స్థాయికి చేరుటకు కారణమవుతున్నది. దోపిడీదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజలను మరల మరల తప్పుతోవ పట్టిస్తూ వారు దోపిడీకి పాల్పడుతున్నారు. ప్రభుత్వం వారు కూడా దీనికి వంత పాడుతున్నారు ఎందుకంటే ప్రభుత్వం కూడా దోపిడీదారుల పక్షాననే ఉంటుంది. ప్రపంచమంతా వైజ్ఞానిక దృక్పథంతో ముందుకు పోతుంటే మన దేశం మాత్రం వేల సంవత్సరాల అజ్ఞానపు ధోరణులను మెదళ్లలో నింపుకొనినాటి భావాలను,మూర?పు భావనలను, మూఢనమ్మకాలను, దురాచారాలను, దుష్ట సంప్రదాయాలను ఇంకా ఆచరిస్తూ ఉన్నారు. ఇదంతా మన ప్రజల్లో ఉన్నటువంటి ఆలోచనా రాహిత్యాన్ని సూచిస్తుంది. విదేశాలు కనిపెట్టిన వస్తు సముదాయాన్ని చూసి కొన్ని సంవత్సరాల తర్వాత మనదేశం వారి సాంకేతికతను అదుక్కొని, ఉపయోగించుకొని తయారు చేసుకుంటున్నాం. విదేశాల సాంకేతిక నైపుణ్యం కన్నా మన దేశం వంద ఏళ్ల వెనుకబడి ఉంది. మన దేశం ఇతర దేశాల కన్నా వైజ్ఞానిక ఆవిష్కరణలో పూర్తిగా వెనుకబడిపోయింది. అధమ స్థాయిలో ఉంది. ప్రపంచాన్ని చూసైనా మన దేశం బుద్ధి తెచ్చుకోవడం లేదు. ఇకనైనా మన దేశ ప్రజలు మూర?త్వాన్ని ,మత మూఢత్వాన్ని కులాల కుళ్ళును, వదలక పోతే ప్రపంచ దేశాలలో మన దేశం నవ్వుల పాలవుతోంది.

## బిర్యాని సెంటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ



పరకాల, జులై 11 (తీన్మార్ న్యూస్): పరకాలలో కేంద్రంలో గురువారం భరత్ బిర్యాని సెంటర్ ను పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కౌన్సిలర్స్ చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, మడికొండ సంపత్ కుమార్, బండి రాణి సదానందం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



అమరచింత, జులై 11(తీన్మార్ న్యూస్): అమరచింత మండల కేంద్రంలో అమరచింత నగర బిజెపి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేసి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నగర శాఖ అధ్యక్షులు క్యామ భాస్కర్,బిజెపి జిల్లా కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ చాకలి రవికుమార్, ఎస్సీ నాయకులు అర్జున్ కుమార్, నరాల సిద్ధ రాములు, దుబాయ్ నారాయణరెడ్డి, కొల్లంపల్లి ఆంజనేయులు, గొల్ల శ్రీనివాసులు, క్యామ భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని అడ్డాకుల దుర్గా వైన్స్

**– అడ్డగోలుగా బెల్టు షాపులకు మద్యం సరఫరా**
**– బెల్టు షాపులతో కుమ్మక్కు.... ఏడు గంటలకే మూసివేత**




వనపర్తి ప్రతినిధి, జూలై 11(తీన్మార్ న్యూస్): అడ్డాకుల మండల కేంద్రంలోని దుర్గా వైన్స్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదు. రాత్రి 10 గంటల వరకు షాప్ తెరిచి ఉంచాలనీ, మైనర్లకు మద్యం సరఫరా చేయకూడదని, షాపు ముందు ధరల పట్టిక ఉంచాలని, ప్రభుత్వ నిబంధనలు ఉన్నా షాపు నిర్వాహకులు మాత్రం వాటిని పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి బెల్టు షాపులకు మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. అడ్డాకుల మండల కేంద్రంలోని దుర్గా వైన్స్ రాత్రి 7 గంటలకు షాపు మూసిచేయడంతో కస్టమర్లు గ్రామాలలో ఉన్న బెల్టు షాపులను ఆశ్రయిస్తున్నారు. దీంతో బెల్ట్ షాపు నిర్వాహకులు ఒక్కొక్క క్వార్టర్, బీర్ సీసాల వెంట 20, రూపాయల నుండి 30 రూపాయలు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. వైన్ షాప్ 10 గంటల వరకు తెరిచి ఉంచినట్లయితే మద్యం తీసుకునే వారమని, ఏడు గంటలకే మూయడంతో బెల్టు షాపులను ఆశ్రయించి 30 రూపాయలు అధికంగా చెల్లిస్తున్నామని జనం వాపోతున్నారు. బెల్టు షాపులతో యజమాన్యం కుమ్మకు అయినట్లు అనిపిస్తుందని కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 7 గంటలకు వైన్స్ మూసి వేయడంతో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కడమేనని కస్టమర్స్ ఆందోళన చెందుతున్నారు. సమయపాలన పాటించని, అడ్డాకుల దుర్గ వైన్స్ బెల్ట్ షాపులకు పరుగులు తీస్తున్న కస్టమర్లు. అక్కడ ఒక క్వార్టర్ వెంబడి, బీర్ వెంబడి అదనంగా రూ,20, 30 వసూలు చేయడంతో బెంబేలెత్తుతున్న కస్టమర్లు. మైనర్లకు మద్యం సరఫరా అడ్డు అదుపు లేకుండా చేస్తున్నారు. ఇటువైపు కన్నెత్తి కూడా చూడని ఎక్సైజ్ యంత్రాంగం. దుర్గా వైన్స్ లో ఇంత తతంగం జరుగుతున్న అడ్డాకుల మండలంలో అసలు ఎక్సైజ్ అధికారులు ఉన్నారో, లేరో, తెలియని పరిస్థితి నెలకొంది. అడ్డాకుల మండలంలోని ఒక్కొక్క గ్రామంలో 5 నుండి 6 వరకు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. బెల్టు షాపులలో రాత్రి 12.గంటల వరకు విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముతున్నారు. నిబంధనలు అతిక్రమించిన దుర్గ వైన్ షాపుపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకుని, షాపును రాత్రి పది గంటల వరకు తెరిచి ఉంచేలా వైన్స్ యాజమాన్యానికి సూచించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



రామన్నపేట, జూలై 11(తీన్మార్ న్యూస్): విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని రామన్నపేట మండల స్వేరో సర్కిల్ అధ్యక్షుడు ఎర్ర నరేష్ స్వేరో అన్నారు. గురువారం రామన్నపేట మండలం, శోభనాద్రిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బిక్షపతి స్వేరో, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు వనపర్తి లో రైతు భరోస అభిప్రాయ సేకరణ

**– సి.పెంటన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దమందడి**



వనపర్తి ప్రతినిధి, జూలై 11(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా రైతులకు తెలియజేయడమేమనగా, రేపు 12వ తేది, శుక్రవారం వనపర్తి పట్టణంలో, మన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా అభిప్రాయ సేకరణపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో, క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం, అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో, మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఐ.టి. కమ్యునికేషన్ పరిశ్రమల శాఖ మంత్రి.దామోదర రాజనర్సింహ, ఆరోగ్య శాఖ మంత్రి.జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర అబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి.డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు.డాక్టర్.మల్లురవి, నాగర్ కర్నూల్ ఎంపీ.తూడి మెగా రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మక్తల్ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, తదితరులు హాజరు కానున్నారు. కావున వనపర్తి జిల్లా రైతులు, రైతు నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని మీ సలహాలు, సూచనలు, మీ యొక్క అభిప్రాయాల ను తెలిపాలని సి.పెంటన్న యాదవ్ కోరరు. వీరితోపాటుగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు గౌరవ పెద్దలందరికి స్వాగతం పలకవలసిందిగా కోరుతున్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రేపు 12వ తేదీ శుక్రవారం ఉదయం 10:30 నుండి 01: 30 నిమిషాల వరకు సమావేశం జరుగుతుందనీ అందరూ తప్పక హాజరవ్వాలని మనస్ఫూర్తిగా సి.పెంటన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా రైతులను పత్రిక ముఖంగా ఆహ్వానించారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐ వెంకటనారాయణ కి ఘనంగా వీడ్కోలు




యాచారం, జూలై 11(తీన్మార్ న్యూస్): యాచారం మండలం లో ఎస్ఐ గా విధులు నిర్వహించిన ఎస్ ఐ వెంకటనారాయణ కీసర పోలీస్ స్టేషన్ కి బదిలీ అయిన సందర్భంగా సిఐ శంకర్ కుమార్ పోలీస్ సిబ్బందితో పాటు గురువారం వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటనారాయణ మాట్లాడుతూ యాచారం మండలం లో విధులు నిర్వహించడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఉద్యోగి జీవితంలో బదిలీలు సహజమని, మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శాంతిభద్రతలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఐ గోపాల్, ఏఎస్ఐ శక్రు, పోలీసు సిబ్బందీ, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసు లేని ప్రతి ఒక్కరు అంగవైకల్యులే

**– ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



వనపర్తి ప్రతినిధి, జూలై 11(తీన్మార్ న్యూస్): మనిషికి అంగవైకల్యం అనేది శాపం కాదని, మంచి మనసు లేని ప్రతి ఒక్క వ్యక్తి అంగవైకల్యుడేనని, అంగవైకల్యం ఉందని ఎప్పుడు కూడా అదేర్య పడవద్దని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి పట్టణంలోని వికలాంగుల పునరావాస కేంద్రాల్లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్ల తయారీ యంత్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వికలాంగుల మాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, డిఆర్డిఓ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం కేంద్రంపై పోరాడాలి

**– రేవంత్ సర్కారుకు ఎస్ వీరయ్య సూచన**

హైదరాబాద్: బీజేపీ ప్రమాదం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య చెప్పారు. ఇటీవల మెదక్‌లో జరిగిన కొన్ని మతోన్మాద ఘటనల పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బక్రీద్ సందర్భంగా రాష్ట్రంలో చోటు చేసుకున్న ఘర్షణలను ప్రస్తావిస్తూ బీజేపీ మూడో సారి అధికారం లోకి వచ్చాకే ఇవన్నీ జరిగాయని గుర్తు చేశారు. మెదక్‌కు సంబంధించి ప్రభుత్వం స్పందించి, బాధ్యులపై కేసులు నమోదు చేసినప్పటికీ, అది సరిపోదని అన్నారు. ఈ ఘటనపై సీఎం రేవంత్, మిగతా మంత్రులు నోరు మెదపకపోవటం శోచనీయమన్నారు. మతోన్మాదాన్ని నిలువరించాల్సిన బాధ్యత అధికార పార్టీగా కాంగ్రెస్‌కు, పీసీసీ చీఫ్‌గా రేవంత్‌కు లేదా? అని ప్రశ్నించారు.

# సిద్దిపేట న్యాయవాదిపై దాడికి జిల్లా కోర్టు ముందు నిరసన

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ముందు నిరసన**



ములుగు, జులై 11 (తీన్మార్ న్యూస్): గురువారం బార్ అసోసియేషన్ ములుగు వారి ఆధ్వర్యంలో సిద్దిపేట కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్న రవికుమార్ న్యాయవాది పై దాడి చేసిన పోలీస్ ఏఎస్ఐ ఉమ రెడ్డి దాడి చేసి గాయపర్చి ఇబ్బందులకు గురిచేసిన పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తు న్యాయవాదులు అందరు విధులను బహిష్కరించి, ములుగు జిల్లా కోర్టు ముందు నిరసన తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. వినయ్ కుమార్, కార్యదర్శి కె. సునీల్, సీనియర్ న్యాయవాదులు ఎం. వెంకటేశ్వర్ రావు, బి. సారంగపాని, బి. చంద్రయ్య, ఆర్. భిక్షపతి, కొండి రవీందర్, ఎస్. చిరంజీవి,బి.ప్రతాప్, ఎం. అశోక్, ఓ. రాజేందర్, ఎం. విజయ్ కుమార్, ఎండి. మన్ సూర్ అలీ, ఎల్.మాధవశంకర్, కే. కుమారస్వామి,మహిళ న్యాయవాదులు సుష్మిత, పీ. అర్చన, బి. నవత, జి. రజిత, ఎం. మానస తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి, జూలై 11(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను గురువారం రోజు జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సెంటర్ లోని డయాలసిస్ వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందించే వైద్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డుకు తిరుగుతూ రోగులను పలకరిస్తూ డాక్టర్లు అందిస్తున్న సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు కొనసాగాలని, సీజనల్ వ్యాధులు రానున్న నేపథ్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో సరిపడా మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సంబంధిత వైద్య అధికారులను ఆదేశించారు.

# దాతృత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

**– కిరణ్ కుటుంబానికి రూ 53 వేల ఆర్థిక సాయం**

**– పాప పేరు మీద డిపాజిట్ చేసి బాండ్ అందజేసిన చిన్ననాటి స్నేహితులు**



ఇబ్రహీంపట్నం, జూలై 11(తీన్మార్ న్యూస్):ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని శేరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. తమతో పాటు కలిసి చదివిన చింతపల్లిగూడా కి చెందిన జోగు కిరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడని, ఆయనకు భార్య,ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పూర్వ విద్యార్థులంతా కలిసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కిరణ్ లేని లోటు తీరనిదని అన్నారు. చిన్ననాటి స్నేహితులంతా కలిసి అదే వేదికన రూ.53 వేలు కిరణ్ కూతురు మధుశ్రీ పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసి బాండ్ ను తన భార్యకు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. తోటి స్నేహితులు మాట్లాడుతూ ఎలాంటి ఆపద వచ్చినా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అందరం కలిసికట్టుగా ముందుంటామని ధైర్యం నింపారు.

# ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**– 76 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ**

**– చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

ఆత్మకూరు, జులై 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 76 షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. మహిళా సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా మహిళా సంఘాలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేసే దుస్తులను కుట్టే పనిని స్థానిక మహిళా సంఘాల ద్వారానే జరుగుతుందని మహిళలకు జీవనోపాధిని పెంపొందించిందికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆత్మకూరు మండల కేంద్రానికి నూతన ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు ఆగస్టు 15వ తారీఖున రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న మాటను నిజం చేస్తామని అన్నారు. ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్ చేయడమే నా లక్ష్యమని అదే విధంగా ఆత్మకూరు మండలానికి ఒక పీజీ కాలేజీని మరియొక గురుకుల కాలేజీని త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆత్మకూర్ మండల అభివృద్ధి కి పూర్తిస్థాయిలో నేను సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు పురపాలక మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో రాజు, ఎంపిడిఓ సుజాత, టీపీసీసీ అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ కన్వీనర్ కేశం నాగరాజ్ గౌడ్, మక్తల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, సింగిల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, మాజీ మండల అధ్యక్షులు రహమతుల, ఆత్మకూరు పట్టణ యూత్ కాంగ్రెస్ సంగేపాగ వంశీ, గడ్డం శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయండి

**– మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి**



ఆత్మకూర్, జులై 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలోని వివిధ అభివృద్ధి పనులకు సీసీ డ్రైనేజీలు మరియు సిసి రోడ్స్ మరియు పలు అభివృద్ధి పనులకు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయాలని ఆత్మకూర్ పురపాలక సంఘ పాలకవర్గం ఆధ్వర్యంలో స్థానిక మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే రెండు కోట్ల రూపాయలను ఆత్మకూరు మున్సిపాల్ కి మంజూరు చేస్తారని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆత్మకూర్ పురపాలక మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, వైస్ చైర్పర్సన్ విజయభాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న బాల్యమిత్రులు

**– స్నేహితుని కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందుచేత**



తుర్కపల్లి, జూలై 11(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవతగతి వరకు చదువుకున్న,1999-2000 బ్యాచ్ ఎస్ఎస్సి స్టూడెంట్స్ తన స్నేహితుని కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందచేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తుర్కపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామమానికి చెందిన కోట సురేష్(సూరి)తమతో కలిసి పదవతగతి వరకు చదువుకున్నాడని, గత 15 సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో మరణించడం జరిగిందని, ఆ తరువాత అతని భార్య కూడా చనిపోయిందని మృతుని స్నేహితులు తెలిపారు. కాగా నేడు వివాహం జరుపుకున్న తన స్నేహితుని కూతురు కోట శ్రావణి వివాహానికి తమ వంతు సహాయంగా పూర్వ స్నేహితులు 40 వెయిల రూపాయల విలువగల బంగారాన్ని అందచేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ.స్నేహితుని జ్ఞాపకార్థం చిన్న సహాయం చేయడం తమకు సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ స్నేహితులు షేక్ బూరాన్, ఏ.అంజనేయులు, గోనె మధు, కే.ఉపేంద్ర చారి, ఎస్ రఘు, కె.లక్ష్మీనారాయణ, జె శ్రీను,ఎ.బాలరాజు, ఎ.శ్రీనివాస్,బి రవి, ఎండి అష్ఫక్, పి.జహంగీర్, ఏ.సైదులు, బి.రవీందర్, డి.శ్రీనివాస్, ఏ.బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# 11 కేవి కరెంటు వైర్లు తొలగించాలి

**సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగ స్వామి**



చిట్యాల, జూలై 11(తీన్మార్ న్యూస్): గుండ్రాంపల్లి గ్రామంలో 8,9,10 వార్డులల్లో ఇండ్ల మీద ఉన్న 11కేవీ కరెంటు వైర్లు తొలగించాలని సిపిఐ(ఎం) పార్టీ చిట్యాల రూరల్ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు గుండ్రాంపల్లి గ్రామంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా విచ్చేసిన జెడి అగ్రికల్చర్ అధికారి కి సిపిఐ (ఎం) పార్టీ తరఫున వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా 11 కెవి కరెంటు వైర్లు ఇండ్ల మీద ఉండడం మూలంగా అర్ధరాత్రి కరెంటు వైర్లు తెగిపోవడం తోటి ఇండ్లలల్లో ఉన్న ప్రజలు చావు బతుకుల తోటి జీవనం కొనసాగించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని ఈ ప్రభుత్వ హయాంలోనైనా కరెంటు వైర్లను తొలగించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) పార్టీ గుండ్రాంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, నాయకులు జోగు లక్ష్మయ్య, రమేష్, సత్తయ్య, ముత్తయ్య, లింగస్వామి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దాడులకు నిరసనగా విధులు బహిష్కరణ

**– చేసిన రామన్నపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు**



రామన్నపేట, జూలై 11(తీన్మార్ న్యూస్): న్యాయ వాదులపై దాడి కి నిరసనగా విధులను బహిష్కరించిన రామన్నపేట బార్ అసోసియేషన్ న్యాయవాదుల రక్షణకు అనుకూలంగా కేంద్రం ప్రత్యేక చట్టం ను రూపొందించాలని, పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు, విది నిర్వహణ లో బాగంగా సిద్దిపేట న్యాయవాది రవి కుమార్ అనే న్యాయవాది పై సిద్దిపేట పోలిస్ స్టేషన్ కి చెందిన ఏ .ఎస్ఐ అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయరిచారు. ఈ విషయం ను ఖండిస్తూ న్యాయవాదుల రక్షణ గా కేంద్రం ప్రత్యేక చట్టంను రూపొందించాలి అని కోరుతూ, న్యాయవాది రవి కుమార్ పై చేసిన దాడిని ఖండిస్తూ రామన్నపేట కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. దాడి నీ ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. న్యాయ వాదుల పై రోజూ రోజు కు పెరుగుతున్న దాడులకు రక్షణ గా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తేవాలని, న్యాయవాదుల కు రక్షణగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్, కార్యదర్శి కేమ రామదాసులు డిమాండ్ చేశారు. న్యాయవాదులు పెద్ద ఎత్తున దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉయ్యాల హనుమంతు గౌడ్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లింగయ్య, సత్తయ్య, శ్రవణ్ కుమార్, కోశాధికారి మామిడి వెంకట్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్వంచ జగ్గయ్య, బర్ల డేవిడ్, నకరికంటే మొగులయ్య, యాదాసు యాదయ్య, బాలరాజు, దినేష్, స్వామి, రమేష్, రోసి, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం

**– పలు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కు వినతిపత్రం**



ఆత్మకూర్, జులై 11(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మండలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సారథ్యంలో మక్తల్ పట్టణ కేంద్రానికి సివిల్ కోర్టు మంజూరైన సందర్భంగా ఆత్మకూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి ఘన సన్మానం చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలు ఆత్మకూర్ సివిల్ కోర్టు నుండి ఆత్మకూర్ మెయిన్ రోడ్డు వరకు డబల్ సీసీ రోడ్డు వెయ్యాలని, స్థానిక సివిల్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఫండ్స్ నుండి నిధులు మంజూరు చేయాలని, సీసీ కుంట మండలాన్ని సంబంధించిన కేసులు పరిష్కారానికి స్థానిక ఆత్మకూర్ సివిల్ కోర్టుకు మార్చాలని వినతిపత్రం ద్వారా తమ సమస్యలను స్థానిక ఎమ్మెల్యేకు వెల్లుపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అక్కల నారాయణ గౌడ్, జనరల్ సెక్రెటరీ దివాన్జి అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జీకే.రాములు, సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి, న్యాయవాద బృందం, తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల టౌన్ షిప్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం

**అధికారులతో ఎమ్మెల్యేల సమీక్షా సమావేశం**



వరంగల్, జులై 11 (తీన్మార్ న్యూస్): కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూములు ఇచ్చిన నిర్వాసితులకు టౌన్ షిప్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు ఆదేశించారు. జాతీయ రహదారులు, ఎయిర్ పోర్ట్ ఏర్పాటులో భూములు కోల్పోతున్న వారికి మానవీయ కోణంలో అధిక పరిహారం అందించాలి అని అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఎయిర్పోర్ట్ భూసేకరణ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, జాతీయ రహదారులకు భూ సేకరణ పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు తోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్, ఎన్ హెచ్ ఏ ఐ భూసేకరణ పై సమీక్షిస్తూ ఇటీవల ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూములు కోల్పోతున్న రైతులతో మానవీయత కోణంలో వ్యవహరించి అధిక ధర చెల్లించాలని కోరిన మేరకు శాశ్వతంగా భూములు కోల్పోతున్న వారి గురించి మానవత దృక్పథంతో సాధ్యసాధ్యాలను పరిశీలించి వారికి పరిహారం గరిష్ట స్థాయిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు సూచించారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి అర్బిట్రేషన్ల ద్వారా భూ నిర్వాసితులతో చర్చించి అధిక ధరలు చెల్లించేలా చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు.కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూముల అప్పజెప్పిన నిర్వాసితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో ఆదేశించిన విధంగా టౌన్షిప్ ఏర్పాటు చేసి అందులో అవసరమైన మౌలిక సదుపాయాలైన పాఠశాల, కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సోమవారం సాయంత్రం కల్లా సిద్ధం చేసి సమర్పించాలని, అదేవిధంగా కాంటూరు మ్యాప్ లను కూడా సిద్ధం చేసి సమర్పించాలని ఇరిగేషన్, టిజిఐఐసి అధికారులను రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశించారు.



# అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

**- సీజనల్ వ్యాధులు పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

**- ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 11(తీన్మార్ న్యూస్): అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో ముందస్తు జాగ్రత్తలు. తీసుకోవాలని, చిన్న చిన్న విషయాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలక్టరు హనుమంత్ కే.జెండగే ఆదేశించారు. గురువారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ కమీషనర్లు, వైద్య అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఎ.ఎన్.ఎం లు, హెల్త్ సూపర్వైజర్లతో ఆయన సీజనల్ వ్యాధుల ముందస్తు జాగ్రత్తలపై సమీక్షిస్తూ మున్సిపాలిటీలు, గ్రామాలలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గుంతలను పూడ్చాలని, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్, ఫాగింగ్ ఏర్పాట్లతో దోమల నివారణకు కృషి చేయాలని, గ్రామాలలోని మంచినీటి ట్యాంకులను ప్రతి నెలా 1, 11, 21 తేదీలలో తప్పనిసరిగా క్లీనింగ్ చేసి క్లోరినేషన్ చేపట్టాలని, 7 రిజిష్టర్లను సక్రమంగా అమలుచేయాలని ఆదేశించారు. నిర్ణీత షెడ్యూలు ప్రకారం ఫాగింగ్ పనులు పకడ్బందీగా చేపట్టి దోమల నివారణకు కృషి చేయాలని తెలిపారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, టైర్లు, పూలకుండీలు, ఫ్రిడ్జిలు, కూలర్లు, కొబ్బరిబోండాలలో నీరు



నిల్వ ఉండకుండా తీసివేసేలా ఇంటింటి అవగాహన కలిగించాలని తెలిపారు. గ్రామాలలో పశువులు మేకలు, గొర్రెలకు ఏర్పాటు చేసిన నీటి తొట్టెలలో నీరు ఎక్కువ కాలం ఉండకుండా తీసివేయాలని గ్రామస్తులకు అవగాహన కలిగించాలని, నీరు ఎక్కువ కాలం నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని, డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాలని, పిచ్చి మొక్కలు, గడ్డి మొక్కలను తొలగించాలని తెలిపారు. వసతి గృహాలలో, పాఠశాలల్లో వ్యాధుల గురించి అవగాహన కలిగించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులు అన్నం తినేపటప్పుడు తప్పనిసరిగా కాళ్లు చేతులు శుభ్రం చేసుకునేలా, వ్యక్తిగత పరిశుభ్రతపై జాగ్రత్తలు తెలుపాలని, వారికి అందించే భోజనం వేడిగా ఉండేలా జాగ్రత్తలు




తీసుకోవాలని అన్నారు. వసతి గృహాలు పాఠశాలలలో పరిసరాల పరిశుభ్రత ముఖ్యమని, పారిశుధ్య చర్యలపై జాగ్రత్తలు తీసుకోవాలని, మిషన్ భగీరథ మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య అధికారులు వసతి గృహాల పర్యవేక్షణలో విద్యార్థులకు సంబంధించిన సిక్ రిజిష్టర్లలో వైద్య వివరాలను పరిశీలించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల వారికి ధైర్యం కలిగించాలని, ఆరోగ్యంపై పాటించే జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని అన్నారు. వర్షాల కారణంగా క్షేత్రస్థాయిలో అలర్ట్ గా ఉండాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య



కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధుల అప్రమత్తత పట్ల కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని, జిల్లా పరిధిలో ఎక్కడైనా ఎపిడమిక్ సీజనల్ డిసీజ్ వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ కు తెలియజేసే విధంగా ఫోన్ నెంబర్లు గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో వుండాలని, స్టాక్ సరిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డెంగ్యూ కేసు నమోదైతే ర్యాపిడ్ యాక్షన్ టీముల సహాయంతో వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలని, అందరికి పరీక్షలు నిర్వహించి ప్రత్యేక వైద్య సహాయం అందించాలని తెలిపారు. సీరియస్ కేసు అయితే కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జిల్లా ఆసుపత్రికి సకాలంలో పంపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాధుల విషయంలో కంట్రోల్ రూమ్ కు సమాచారం అందగానే యుద్ధ ప్రాతిపదికన వైద్య బృందాలను పంపేలా చర్యలు తీసుకోవాలని, గత నాలుగైదు సంవత్సరాలలో వారి పరిధిలోని గ్రామాలలో ఎక్కువ జ్వరం కేసులు నమోదైన ఆ గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రాలలో తగినంత మందుల నిల్వలు ఉండేలా చూడాలని, రాపిడ్ సర్వే లైన్స్ చేపట్టి అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. అతిసారా వ్యాధిపై నిఘా పెట్టాలని,



త్రాగునీటి వనరుల వద్ద, గుంటలు, పైపుల లీకేజీ, ఓవర్ హెడ్ ట్యాంకులకు క్లోరినేషన్ వంటి చర్యలు సక్రమంగా జరిగేలా ఎంపీడీవో లు శ్రద్ధ వహించాలని, వైద్యాధికారులు అన్ని స్థాయిలో తగిన మందులు నిల్వ ఉంచుకునేలా చూడాలని, వైద్య ఆరోగ్యశాఖ అన్ని శాఖలతో సమన్వయం ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పంచాయతీరాజ్, రూరల్ వాటర్ సప్లై, మహిళా శిశు సంక్షేమ శాఖ, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, విద్యాశాఖ, మున్సిపల్ శాఖలతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, దోమలు నిలువ ఉండటానికి వీలు లేకుండా ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చూసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

**ప్రపంచ జనాభా దినోత్సవం**

జూలై 11వ న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని వైద్యులకు సూచించారు. అధిక జనాభా వలన కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించి చిన్న కుటుంబాల ప్రాముఖ్యతను తెలియజేయడానికి గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు, వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ మేమంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, జిల్లా పంచాయితీ అధికారి సునంద, అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బయ్యని నరేష్ నియామకం



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 11(తీన్మార్ న్యూస్): తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బయ్యని నరేష్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ నరేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఆనంతరం నరేష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు కొప్పుల హరినాథ్ కు మరియు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ మహాసభ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని, ముదిరాజులు సామాజిక ఆర్థిక రాజకీయ సంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు.

# బీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవి చేపట్టిన నూతి శ్రీకాంత్ గౌడ్



**- మర్యాదపూర్వకంగా కలిసిన ఇబ్రహీంపట్నం ఓబిసి చైర్మన్ సుబ్బారు పాండు**

ఇబ్రహీంపట్నం, జూలై 11(తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవి చేపట్టిన నూతి శ్రీకాంత్ గౌడ్ ని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఓబిసి చైర్మన్ సుబ్బారు పాండు గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సుబ్బారు పాండు మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్ ద్వారా బీసీలను ఆదుకోవాలని ప్రభుత్వ పథకాలల్లో బీసీలకు పెద్ద పీట వేయాలని కోరారు. బీసీలకు అండగా ఉండాలని అన్నారు. అనంతరం నూతి శ్రీకాంత్ గౌడ్ మట్లాడుతూ బీసీలకు అన్నీ విధాలుగా సహకరిస్థానని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమం లో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నర్సింహ, ఎస్సి సెల్ అధ్యక్షులు చిన్నోల మల్లేష్, బట్టు లింగం, మంద లింగం పాల్గొన్నారు.

# మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితి...

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన టీఆర్ఎస్.. మళ్లీ సెంటిమెంట్ రగిలించాలనే ఆలోచనతో ఉన్నట్టు తెలుస్తోంది. ప్రజలతో ఏర్పడ్డ గ్యాప్ ను ఫిల్ చేసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్టు సమాచారం. ఇదిలా ఉండగా ప్రజలకు విశ్వాసం కల్పించేందుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర చేస్తారనే ప్రచారం కూడా సాగుతోంది. జాతీయ రాజకీయాలంటూ పార్టీ పేరు మార్చుకొని బీఆర్ఎస్ గా మారిన గులాబీ పార్టీ పీఛేముడ్ అనునుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పేరిట ఎన్నికలకు వెళ్లిన బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది. 39 ఎమ్మెల్యే సీట్లు గెలిచి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇందులో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఓటమి.. ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు చెందిన శ్రీగణేశ్ గెలుపుతో.. బీఆర్ఎస్ బలం కాస్తా.. 38కి పడిపోయింది. తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడం 15 చోట్ల మూడోస్థానానికి పడిపోవడం.. చాలా స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడంతో కారు పార్టీ ఉక్కిరి బిక్కిరయ్యింది. గెలిచిన ఎమ్మెల్యేల్లో ఇప్పటి వరకు ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా హస్తం పార్టీలో చేరారు. వరుస వలసలు గులాబీ అధినేతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇవాళ తనతో సమావేశానికి హాజరైన వారు తెల్లారేసరికి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతుండడాన్ని గులాబీ బాస్ జీర్ణించుకోలేక పోతున్నారట. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా కలిసొచ్చిన టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా ప్రజలతో గ్యాప్ ఏర్పడిందని పార్టీ నాయకత్వం భావిస్తున్నదని సమాచారం. ఇవాళ ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలోనూ మాజీ మంత్రి కేటీఆర్ ఇదే అంశాన్ని ప్రస్తావించారు. తాము చేసిన అభివృద్ధి కన్నా సెంటిమెంటే విజయతీరాలకు నడిపిస్తుందని గులాబీబాస్ గట్టిగా నమ్ముతున్నారని సమాచారం. బీఆర్ఎస్ ను టీఆర్ఎస్ గా మార్చడం ప్రజలు పార్టీని ఓన్ చేసుకుంటారని కేసీఆర్ అనుకుంటున్నారని తెలుస్తోంది. విభజన అంశాలను, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తెరమీదకు తెచ్చి పార్టీని ప్రజల్లో ఉంచేందుకు టీఆర్ఎస్ గా మార్చడమే ఏకైక పరిష్కారమని భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# మాజీ ఐపీఎస్ కే ఎసరు పెట్టె ప్రయత్నం

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లాలో మాజీ ఐపీఎస్ అధికారికి చెందిన భూమి అమ్మకానికి కేటుగాళ్ళు పెట్టారు. ముగ్గురు వ్యక్తులు కిలీ పత్రాలు సృష్టించి భూమిని అమ్మేందుకు ప్రయత్నించారు. అందోల్ గ్రామంలో సైబరాబాద్ ఐజిగా విధులు నిర్వహించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రెడ్డికి 57 ఎకరాల భూమి వుంది. ఈ భూమి పై ఫోర్జరీ డాక్యుమెంట్స్ సృష్టించి హైదరాబాద్ చెందిన ఓ బిల్డర్ కు 22 కోట్ల 30 లక్షలకు కేటుగాళ్లు అగ్రిమెంట్ చేసారు. బిల్డర్ నుంచి నారాయణఖేడ్ ర్యాకల్ గ్రామానికి చెందిన ల్యాండ్ బ్రోకర్ సంజీవరెడ్డి టోకెన్ అమౌంట్ కింద 11 లక్షలు తీసుకున్నాడు. ఈ విషయం తెలుసుకుని జిల్లా ఎస్పీ రూపేష్ కి మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు చేసారు. దాంతో జోగిపేట పోలీసులు ల్యాండ్ బ్రోకర్ సంజీవరెడ్డి, మరో ఇద్దరిని అరెస్ట్ చేసారు.

# తీవ్రమవుతున్న డీఎస్సీ వాయిదా ఉద్యమం

హైదరాబాద్, తెలంగాణలో డీఎస్సీ వాయిదా ఉద్యమం రోజు రోజుకూ ఉధృతమవుతోంది. పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థి సంఘాలతో పాటు, అభ్యర్థులు ఉద్యమిస్తున్నారు. వారం రోజులుగా ఉన్నత విద్యాశాఖ కార్యాలయం ముట్టడికి విఫలయత్నం చేస్తున్నారు. చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతలకు దారి తీసింది. ఒకవైపు అభ్యర్థులు నిరసన తెలుపుతున్న సమయంలోనే ప్రభుత్వం డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ ప్రకటిం చింది. జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు ఉంటాయని, జూలై 11 నుంచి హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపింది. దీంతో అభ్యర్థులు అర్ధరాత్రి కూడా పోరాటం కొనసాగిం చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాన విడుదల చేసిన తొలి ఉద్యోగ నోటిఫికేషన్ డీఎస్సీ. ఫిబ్రవరిలో రేవంత్ సర్కార్ 11,062 టీచర్ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. అంతకుముందు 2023లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ కేవలం 5,089 పోస్టులతో సెప్టెంబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించింది. కానీ నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగడంతో పరీక్షలు వాయిదా పడ్డాయి. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాత నోటిఫకేషన్ రద్దు చేసి, దానికి కొత్తగా మరిన్ని పోస్టులు కలిపి నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే గతంలో చేసుకున్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకునేలా సాఫ్ట్‌వేర్ రూపొందించారు. డీఎస్సీ ఉద్యోగాలు పెరగడంతో డీఎస్సీ పరీక్ష కంటే ముందు టెట్ నిర్వహించాలని ప్రభుత్వంపై ఒత్తిడి రావడంతో రేవంత్ సర్కార్ మరింత మందికి అవకాశం కల్పించేలా టెట్ నోటిఫికేషన్ జారీ చేసింది జూన్‌లో పరీక్ష నిర్వహించి అదే నెలలో ఫలితాలు ప్రకటించింది. ఇక డీఎస్సీ పరీక్షల నిర్వహణకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలో విద్యార్థి సంఘాలు, డీఎస్సీ అభ్యర్థులు పరీక్ష వాయిదా వేయాలని ఆందోళనలు చేస్తున్నారు. వాస్తవంగా డీఎస్సీ మొదటి నోటిఫికేషన్ గత సెప్టెంబర్‌లో వచ్చింది. దానిని పరిగణనలోకి తీసుకుంటే.. నోటిఫికేషన్ వచ్చి 10 నెలలు కావస్తోంది. చాలా మంది అభ్యర్థులు పది నెలలుగా డీఎస్సీకి సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో జూన్‌లో కొత్తగా టెట్ రాసిన కొంతమంది కోసం డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని కోరండం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరోవైపు రేవంత్ సర్కార్ ప్రస్తుతం డీఎస్సీ నిర్వహిస్తే ఇటీవల చేపట్టిన ప్రమోషన్లతో మరో నోటిఫికేషన్ ఇవ్వొచ్చని భావిస్తోంది. తద్వారా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీ నిలబెట్టుకోవాలని భావిస్తోంది. కానీ అభ్యర్థుల మాత్రం పదోన్నతుల తర్వాత ఖాళీ అయిన ఉద్యోగాలను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేయాలని, ఆమేరకు పరీక్ష వాయిదా వేయాలని కోరుతున్నారు. ఇక డీఎస్సీ ఉద్యమం వాయిదా వెనుక బీఆర్ఎస్ నేతలు, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్‌కు కొనసాగింపుగానే రేవంత్ సర్కార్ ఫిబ్రవరిలో అదనపు పోస్టులు జోడించిందని. గత నోటిఫికేషన్ ప్రకారం.. నవంబర్‌లోనే పరీక్షలు నిర్వహించాలని, కానీ ఇప్పటికే ఆలస్యమైంది. అయినా తెరవెనుక బీఆర్ఎస్ ఉండి ఉద్యమాన్ని నడిపించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇదిలా ఉంటే.. పది నెలలుగా డీఎస్సీ కోసం సన్నద్ధం అవుతున్న వారు కూడా తాజా ఉద్యమంపై అభ్యంతరం తెలుపుతున్నారు. ఇప్పటికే తాము వేల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకున్నామని, దాదాపు ఏడాదిగా ప్రిపరేషన్‌లో ఉన్నామని పేర్కొంటున్నారు. ఈ సమయంలో పరీక్ష వాయిదా వేయడం సరికాదంటున్నారు. త్వరగా ఈ డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తే.. ఉపాధ్యాయుల పదోన్నతి తర్వాత ఖాళీ అయిన పోస్టుల భర్తీకి మరో నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. రేవంత్ సర్కార్ కూడా ఇదే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# బీజేపీ బ్యాక్ స్టెప్ ఎందుకు...

హైదరాబాద్, రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. తెలంగాణలో 8 అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్‌లో 8 స్థానాలను గెలుచుకున్న కమలం పార్టీ వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడుకు కళ్లెం వేయాలని చూస్తోంది. అయితే, అందుకు అనుగుణంగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు సీనియర్ నాయకులను తమ పార్టీలోకి లాక్కుంటోంది. కానీ, బీజేపీలో మాత్రం ఒక్కరంటే ఒక్కరు కూడా ఇప్పటివరకు చేరింది లేదు. భవిష్యత్తులో అయినా బీజేపీలో చేరుతారా.. అనేది కూడా సస్పెన్స్‌గా మారింది. దీంతో జాయినింగ్స్ కమిటీ ఉన్నట్టా.. లేనట్టా? అనే ప్రశ్నలు శ్రేణుల్లో ఉత్పన్నమవుతున్నాయి.ః వాస్తవానికి ఏ పార్టీలో లేనివిధంగా కేవలం చేరికలకే ప్రత్యేకంగా కమిటీ వేసిన పార్టీ బీజేపీ. ఈ బాధ్యతలను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు అధిష్టానం అప్పగించింది. అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ కమిటీని ప్రకటించారు. అయితే, అప్పుడు పార్టీలో పలువురు చేరినా.. ఆశించిన స్థాయిలో మాత్రం ఆదరణ దక్కలేదు. ఒకానొక సమయంలో కమిటీ ఏర్పాటుపై సొంత పార్టీ నేతలే పెదవి విరిచారు. అసలు చేర్చుకునేందుకు కూడా ఒక కమిటీ ఉంటుందా? అని విమర్శలు చేసిన వాళ్లు కూడా ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ 'ఆపరేషన్ ఆకర్ష్' పేరిట దూసుకుపోతుంటే బీజేపీలో మాత్రం ఎలాంటి జాయినింగ్స్ లేవు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సమానంగా సీట్లు సాధించిన కమలం పార్టీలో ఒక్కరంటే ఒక్కరు కూడా చేరకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడుకు కళ్లెం వేసేదెలా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీ దూకుడుకు కళ్లెం వేయాలంటే కింది స్థాయిలో కేడర్‌ను పెంచుకోవాల్సి ఉంది. కానీ, అందుకు అనుగుణంగా కమలం పార్టీలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గ్రౌండ్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కమలం పార్టీ ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తోంది. అందుకోసం బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని హైకమాండ్ ఆదేశించింది. కానీ, ఎన్ని కమిటీలు పూర్తయ్యాయనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. కాగా, ఇటీవల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తమకు టచ్‌లో 26 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని బాంబు పేల్చారు. అయితే, వారిని రాజీనామా చేయాలని కోరడంతో వారంతా తమ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. అయితే, వారంతా బీజేపీలో చేరతారా..లేదా? అన్నది సస్పెన్స్‌గా మారింది. స్థానిక సంస్థల్లో సత్తా చాటాలంటే గ్రౌండ్ లెవల్లో నేతల చేరిక తప్పనిసరి. బడా స్థాయి నేతలు చేరకపోయినా.. కార్యకర్తలు, శ్రేణులను చేర్చుకున్నా స్థానిక సంస్థలకు పనికొస్తుందని పలువురు నాయకులు భావిస్తున్నారు. కానీ, అందుకు అనుగుణంగా పార్టీ చర్యలు చేపట్టడం లేదని, చేరికల కమిటీ కూడా దృష్టి కేంద్రీ కరించడంలేదనే విమర్శలు వస్తున్నాయి. మరి తెలంగాణలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ ఎలాంటి వ్యూహరచన చేస్తుందనేది తెలియాలంటే వేచిచూడాల్సిందే.

# యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

లక్నో, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మొత్తం పద్దెనిమిది మంది ప్రయాణికులు స్పాట్‌లోనే మృతి చెందారు. డబుల్ డెక్కర్ బస్సు పాల కంటైనర్‌ను వెనుక నుంచి ఢీ కొట్టింది. దీంతో బస్ మొత్తం కంటైనర్‌లోకి దూసుకెళ్లడంతో ఘోరం జరిగిపోయింది. లక్నో-ఆగ్రా ఎక్స్ ప్రెస్‌వేపై జరిగిన ప్రమాదంలో 30 మందికిపైగా గాయపడ్డారు. బీహార్‌లోని సీతామర్హి నుంచి ఢిల్లీ వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. డబుల్ డెక్కర్ బస్సు అదుపు తప్పి మిల్క్ కంటైనర్‌ను ఢీకొట్టింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బస్సులో ఇరుకున్న వారిని బయటకు తీశారు. బెహతా ముజావర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్హా గ్రామం వద్ద ఈ ప్రమాదం జరిగింది.

# రైతు బంధు పేరుతో రియల్ వ్యాపారులకు పన్నారం

మెదక్, ఆరుగాలం శ్రమించే రైతులను నిండా ముంచారు. అబద్దాలతో అరచేతిలో వైకుంఠం చూపించి వారి భూములను కారుచౌకగా కొట్టేశారు. ఇలా సేకరించిన వేలాది ఎకరాల భూమిని అందమైన బ్రోచర్లు, కనువిందు చేసే ప్రాజెక్టు వీడియోలతో గుంటల లెక్కన ఫామ్‌లాండ్స్‌గా మార్చి మధ్యతరగతికి అంటగట్టేశారు. మొక్కల పెంపకం, రిసార్ట్స్ నిర్మాణం అంటూ మాయమాటలు చెప్పి వేలకోట్లు కూడబెట్టుకున్నారు. ఇదంతా ఒకెత్తయితే.. పేద రైతులకు పంట పెట్టుబడిగా తెలంగాణ ప్రభుత్వం ఇస్తు?న్న రైతు బంధు లక్ష్యానికి తూట్లు పొడుస్తూ.. ఆ సాయాన్ని అనర్హులకు అందేలా చేసి ప్రభుత్వ ఖజానాకు చిల్లుపెట్టారు. జనతా, న్యూ లీఫ్ ఎకో ఫామ్స్, క్రీక్ సైడ్ ఫామ్ ల్యాండ్, గ్రీన్ వ్యాలీ, నీమ్స్ బోరో, జీఎస్ఆర్‌వ్యా.. ఒక్కటేమిటి.. ఇలా వందలాది కంపెనీలు, ఆ కంపెనీల వెనక కొందరు రాజకీయ ప్రముఖులు చేస్తున్న చీకటి వ్యాపారంతో .. నేటికీ రైతుబంధు పథకం నిర్వీర్యం అవుతూనే ఉంది.జహీరాబాద్ పార్లమెంటు స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలిచిన బీబీ పాటిల్.. గతంలో ఇక్కడ మెగా ఫుడ్ ప్రాజెక్టు పేరుతో పేద రైతుల భూములను కారుచౌకగా కొట్టేశారు. ముఖ్యంగా కర్ణాటక ? తెలంగాణ సరిహద్దులోని రైతుల నుంచి ఈయన గారు సుమారు 500 ఎకరాల భూమిని ఎకరం రూ. 10 వేల మొదలు లక్ష రూపాయల లెక్కన కొనుగోలు చేశారు. తెలంగాణలో ఎక్కడైనా పది లక్షల లోపు భూమి దొరకటం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో నిరుపేదలను మాయచేసి వారి భూముల రిజిస్టర్ చేయించుకున్నారు. తర్వాత అక్కడ మెగా ఫుడ్ ప్రాజెక్టు రాకపోవటంతో నాటి ఎంపీ మీద తీవ్రంగా వ్యతిరేకత వచ్చింది. అంతేకాదు.. తమ భూములను కారుచౌకగా కొట్టేసి, ఆయన వ్యాపారం చేసుకుంటున్నారనే అసలు వాస్తవమూ బయటికి వచ్చింది. పేద రైతుల భూములను పెద్దల పరం కావటంలో బ్రోకర్ కనకరాజు చక్రం తిప్పాడు. బీబీ పాటిల్, నారాయణ్ ఖేడ్ సమీప ప్రాంతంలో పదుల సంఖ్యలో ఫామ్‌లాండ్స్ కంపెనీలు వేలాది ఎకరాలు కొనుగోలులో ఇతగాడి పాత్ర ఉంది. జోగిపేట– నారాయణఖేడ్ మధ్యలోని ఓ కుగ్రామంలో పుట్టి, సాధారణ రియల్ ఎస్టేట్ బ్రోకరుగా జీవితాన్ని ప్రారంభించిన కనకరాజు.. బ్రోకరిజానికి కొత్త అర్థాలు నేర్పాడు. కొవిడ్ తర్వాత నగర శివారులో ఫామ్‌లాండ్స్, ఫామ్‌హౌస్ కల్చర్ పెరగటంతో దీనిని కనకరాజు కొత్త వ్యాపారసూత్రంగా మలచుకున్నాడు. పెద్దలు కారుచౌకగా కొనుగోలు చేసిన భూములను.. గుంటల లెక్కన అమ్మటానికి రంగం సిద్ధం చేశాడు. అందమైన లేవుట్స్, కన్నుచెదిరే వీడియోలు తీయించి.. ఎకరం లక్షకు కొన్న భూములను 5 గుంటలు.. 2 లక్షల లెక్కన మార్కెటింగ్ ఏజెంట్లను పెట్టి అమ్మించాడు. ఇందులో మొక్కలు పెంచుతామని, అది అదనపు ఆదాయమని నమ్మబలకటమే గాక.. రైతుబంధు, రైతుబీమా సాయం అందిస్తామని ప్రచారాన్ని జోరుగా చేశారు. అంతేకాదు.. పెద్దల భూములు అమ్మే క్రమంలో లీగల్ సమస్యలు రాకుండా కనకరాజు తీసుకున్న జాగ్రత్తలు చూస్తే.. మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. రసీదుల మీద ఉండే అడ్రస్‌లు, కాగితాల మీద ఉండే పేర్లు అతగాడి ముందుచూపుకు నిదర్శనం. మొత్తానికి ఇటు కమిషన్లు, అటు పెద్దల దగ్గర పొందిన వ్యాపార వాటాలతో ఒకనాటి ఏజెంట్ కనకరాజు.. నేడు కోట్లకు పడగలెత్తేశాడు.నారాయణ్ ఖేడ్ సమీప ప్రాంతాల్లో పదో తరగతి చదివి ఖాళీగా ఉన్న నిరుపేద విద్యార్థులను టార్గెట్ చేసుకున్న కనకరాజు.. వారికి ఉద్యోగాలిస్తానంటూ పిలిపించి నిలువునా ముంచినవైనమూ ఇప్పుడు బయటికి వస్తోంది. ఇలా వచ్చిన విద్యార్థుల్లో మేజర్లను గుర్తించి, వారి పేరు మీద భూములు రిజిస్ట్రేషన్ చేయించి, తర్వాత చెక్ బౌన్స్ వంటి ఏదైనా లీగల్ సమస్యలు వస్తే.. సడన్‌గా కనకరాజు ముఖం చాటేసేవాడు. ఉద్యోగమని పోయి.. తర్వాత కేసుల్లో ఇరుక్కుని ఎందరో యువకులు కోర్టులకు తిరగాల్సిన దుస్థితి. అంతేకాదు.. ఈ యువకులు రోజంతా తిరిగి పబ్లిసిటీ చేసినా నెలాఖరు జీతాలు మాత్రం ఇచ్చేవాడు కాదు. ఇదేంటని నిలదీసిన వారికి రూపాయి కూడా ఇవ్వకుండా పంపేశాడు. ఇదేకాదు.. ఒక్క ఫ్లాట్ బుక్ చేయిస్తే కమిషన్ వస్తుందన్న ఆశతో అనేకమంది స్థానిక యువకులు రోజుల తరబడి కష్టపడి ఒకరిద్దరు కస్టమర్లను తీసుకు వస్తే.. కస్టమర్ పేరిట ఫ్లాట్ రిజిస్టర్ కాగానే, ఈ యువకులకు ఇవ్వాల్సిన కమిషన్ ఎగ్గొట్టిన ఘనుడు ఈ కనకరాజు. ఒకవైపు, కోట్లకు పడగలెత్తి, తమ కళ్లముందు లగ్జరీ జీవితాన్ని అనుభవిస్తూ.. తమకివ్వాల్సిన నాలుగైదు వేల కమిషన్‌నూ కాజేశాడని సదరు యువకులంతా వాపోతున్నారు. సేల్స్ కంపెనీలకు, చిన్నా చితకా ఉద్యోగాలు చేసుకునే వారికి పార్ట్ టైమ్ ఆదాయం అంటూ.. వాహనాల్లో వెంచర్ల వద్దకు తీసుకుపోయి.. యాభై ఎకరాల్లో తిప్పి, కనుచూపు మేర ఉన్న వెయ్యి ఎకరాలు మనదేనంటూ వారికి మంచి ట్రైనింగ్ ఇచ్చారు. అంతే కాదు.. ఒక ఫ్లాట్ అమ్మితే.. 30 శాతం కమిషన్ ఆఫర్ చేశారు. దీంతో వీరంతా '5 గుంటల ఫ్లాట్.. రూ. 2 లక్షలకే. హైదరాబాద్ శివారులో మీకంటూ ఒక సొంత ఫ్లాట్. చందనపు మొక్కలు మేమే పెంచి మీకిస్తామంటూ ఆఫర్. ఆరు నెలలకోసారి రైతుబంధు, పీఎం కిసాన్ నిధులు, రైతు బీమా. సర్వహక్కులతో ప్రత్యేక పాస్‌బుక్ ఇచ్చే బాధ్యత మాది' వంటి ప్రచారం చేసేలా కనకరాజు, మరో నలుగురు కలిసి ప్లాన్ చేశారు. దీంతో కమిషన్ కోసం ఏజెంట్లు.. శని, ఆదివారాల్లో వందలమంది కస్టమర్లను విహారయాత్రలా తీసుకుపోవటం, మంచి భోజనం పెట్టి, బ్రోచర్లుచేతిలో పెట్టి, స్పెషల్ వీడియో ప్రజంటేషన్ ఇచ్చి.. కమిట్ చేయించి, అతి తక్కువ సమయంలో వందల ఎకరాల్లో వేసిన ఫామ్‌లాండ్స్ అమ్మేశారు. ఈ దందా సాఫీగా జరగటం వెనక మాజీ మంత్రి హరీష్ రావు పాత్ర కూడా ఉంది.తెలంగాణ ప్రివెన్షన్ ఆఫ్ ఫ్రాగ్మెంటేషన్ అండ్ కన్సాలిడేషన్ ఆఫ్ హోల్డింగ్స్ యాక్ట్ 1956 , సెక్షన్ 4 ప్రకారం? వ్యవసాయ భూమిగా పేర్కొనే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయాలంటే దాని విస్తీర్ణం కనీసం 20 గుంటలు ఉండాలి. కానీ, నాటి ప్రభుత్వంలోని మంత్రి, ఇతర ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో అక్రమ లేఅవుట్లలోని స్థలాలను కొనుగోలు చేసినవారికి రిజిస్ట్రేషన్లు రెవెన్యూ కార్యాలయంలో ధరణిలో తహసీల్దార్లు చేసేసారేశారు. ఒక గుంట భూమి రిజిస్ట్రేషన్ చేసినా కొత్త రెవెన్యూ సంస్కరణల ప్రకారం.. కొనుగోలుదారుడికి పట్టా పాస్ బుక్ రావటం, రైతుబంధు, పీఎం కిసాన్ నిధులు రావటం మొదలైంది. దీనికి తోడు.. ఫామ్‌ల్యాండ్ లేఅవుట్లపై స్పష్టమైన పాలసీ లేకపోవటం ఫామ్ ల్యాండ్ కంపెనీలకు వరంగా మారింది. ఈ అక్రమార్కులు దందా కారణంగా పేద రైతుల కోసం పెట్టిన రైతుబంధు, రైతుబీమా పథకాల నిధులు అనర్హుల పాలయ్యాయి. ఏటా రూ. 300 కోట్ల చొప్పున ఇన్నేళ్లుగా ఖజానాకు చిల్లుపడుతూ వచ్చింది. సుమారు 18 లక్షల మంది రైతుల భూముల ఫామ్‌లాండ్స్‌గా మారాయని, తెలంగాణలో 2 లక్షల ఎకరాలు ఈ లెక్కన వ్యవసాయభూమి ఫామ్‌లాండ్ రూపంలోకి మారిందని గణాంకాలు చెబుతున్నాయి.

సర్కారు ప్రస్తుత లెక్కలు

| భూమి | రైతుల సంఖ్య |
|---|---|
| ఎకరం లోపు | 24.24 లక్షలు |
| 2 ఎకరాల లోపు | 18 లక్షలు |
| 3 ఎకరాల లోపు | 11. 31 లక్షలు |
| 4 ఎకరాల లోపు | 6.55 లక్షలు |
| 5 ఎకరాల లోపు | 5 లక్షలు |
| 5 ఎకరాల పైన | 4.5 లక్షలు |

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం...

హైదరాబాద్, హైదరాబాద్ మహా నగరం డ్రగ్స్ దందాకు కేంద్ర బిందువుగా మారడంతో పోలీసుల ప్రత్యేక దృష్టి సారించారు. సిటీలోని కొన్ని పబ్?లు, డ్రగ్ సరఫరదారులు, వినియోదారులకు అడ్డగామారడంతో స్పెషల్ ఫోకస్ పెట్టారు. మంగళవారం అర్ధరాత్రి నగరంలోని ప్రధాన జంక్షన్స్?లో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలో వీకెండ్ పార్టీలతో కొంత మంది యువతీ, యువకులు చెలరేగిపోతున్నారు. మత్తుకు బానిసై అనేక అకృత్యాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే డ్రగ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది. పోలీసులకు కీలక ఆదేశాలు జారీ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చాలన్నారు. దీనిపై సినిమా ఇండస్ట్రీ వాళ్లకు కీలక సూచనలు చేశారు. డ్రగ్స్ కంట్రోల్ పై కొన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అలా చేస్తేనే సినిమాలకు ప్రత్యేక రాయితీలు ఇస్తామన్నారు. దీంతో సినీ పరిశ్రమలోని కొందరు పెద్దలు ముందుకు వచ్చి మాదకద్రవ్యాల నియంత్రణ, నిషేధంపై అవగాహన కార్యక్రమాలు కల్పించారు.కాజాగూడలోని ఒక పబ్?లో డ్రగ్స్ తీసుకున్న 24 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసులు నమోదు చేసి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. నగరంలోని పలు పబ్బులు డ్రగ్స్?కు అడ్డగా మారుతున్నదని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో అర్ధరాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏ మాత్రం అనుమానం వచ్చినా వారిని వదలకుండా వాహనాలను ఆపి చెక్ చేస్తున్నారు. సంబంధించిన కాగితాలను పరిశీలించి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో యువతకు నార్కొటిక్ విభాగంలోని డ్రగ్స్ కంట్రోల్ ఏజెన్సీ పోలీసులు కీలక ఆదేశాలు జారీ చేస్తున్నారు.

# టీచర్స్ కావాలంటూ రోడ్డెక్కిన విద్యార్థులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల గుమ్మడవల్లి ప్రభుత్వ పాఠశాలలో రెండు వందల మంది విద్యార్థులకు కేవలం ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఈ విద్యాసంవత్సరం వృధా చేయద్దంటూ ఫ్లగ్ కార్డులు పట్టుకుని రోడ్డుపై బైఠాయించారు.మొత్తం పిల్లలు రెండొందలు వరకూ ఉండగా 36 మంది పదవతరగతి విద్యార్థులున్నారు.తమ పాఠశాలకు వెంటనే ఉపాధ్యాయులను రిక్యూట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.తమ పిల్లలు చేస్తున్న నిరసనకు తల్లితండ్రులు కూడా మద్దతుగా రోడ్డుపైకి వచ్చి ధర్నాలో పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ వెంటనే స్పందించి గుమ్మడవల్లి పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# కవితకు బెయిల్ ఎప్పుడు...

హైదరాబాద్, మరో 3 రోజుల్లో 4 నెలలు అవుతుంది. లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ, మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టై. బెయిల్ పిటిషన్లు, కస్టడీ పిటిషన్లు.. విక్టరీ సింబల్స్, మీడియాకు లేఖలు.. ఇలా జరిగిపోతూనే ఉన్నాయి. కవిత తీహార్, రౌజ్ అవెన్యూ కోర్టు మధ్య చక్కర్లు కొడుతూనే ఉన్నారు.కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కాం కేసులో అరెస్టై 116 రోజులైంది. ఇప్పటి వరకు భర్త అనిల్ కుమార్, అన్న కేటీఆర్, హరీష్ రావు సహా అనేకమంది కుటుంబ సభ్యులు.. కవితను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లారు. కానీ కేసీఆర్ మాత్రం ఒక్కసారి కూడా వెళ్లలేదు.. కానీ కూతురు కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆమె జైల్లో ఉండి వంద రోజులు దాటి 15 రోజులైంది. దీంతో జైల్లో మగ్గిపోవాల్సి రావడంతో కవిత ఉక్కిరిబిక్కిరవుతున్నట్టు తెలుస్తోంది. కుటుంబ సభ్యుల తీరుపైనా ఆమె ఆగ్రహంతో ఉన్నారట. ఎవరూ తనను పట్టించుకోవడం లేదని కోపంతో ఉన్నారట. అంతేగా మరి.. మొన్నటి వరకు.. ఎన్నికలు, ఆ తర్వాత పరిణామాలతో ఇక్కడి బీఆర్ఎస్ హడావుడిగా ఉంది. కేటీఆర్ కవిత వంక చూసింది లేదు. తీరా అన్ని పనులు ఇక్కడ చక్కబెట్టుకోని ఢిల్లీ పయనమయ్యారు. ఓ రెండు, మూడు సార్లు కవితను చూశారు కేటీఆర్, హరీష్ రావు. ఇప్పుడిక కవిత బెయిల్ కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.ఇన్ని రోజులు జైలు జీవితం గడపడంతో కవిత ఫ్రస్టేషన్‌లో ఉన్నట్టు సమాచారం. అందుకే ఆమెను ఎంత తొందరగా వీలైతే.. అంత త్వరగా బయటికి తీసుకురావాలని చూస్తున్నారు. అందుకే లాయర్లతో మాట్లాడేందుకు ఢిల్లీ పయనమైనట్టు పైకి చెబుతున్నారు. కానీ లోలోపల కమలం నేతలతో బేరసరాలకు వస్తున్నట్లు సైతం టాక్ వినిపిస్తోంది. కానీ ఇన్నిసార్లు కోర్టు చుట్టూ తిరిగిన కవిత బయటకు రాలేదు. పైగా ఓ వైపు ఈడీ కవితకు బెయిల్ రాకుండా గట్టిగానే ప్రయత్నిస్తోంది. ఇటువైపు హరీష్ రావు, కేటీఆర్ ప్రయత్నాలు లాయర్ల కోసమే అంటే.. కేజ్రీవాల్‌కే రాని బెయిల్ కవితకు కష్టమే అన్న వాదన వినిపిస్తోంది.సరే వీరిద్దరి ప్రయత్నాలు కాస్త పక్కకు పెడితే.. కూతురి కోసం తండ్రి వర్రీ అవుతున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇప్పటికిప్పుడు తెరపైకి వచ్చింది కాదు. ఎన్నో ఏళ్లుగా నడుస్తున్న పంచాయితీ. కానీ అప్పుడు, ఇప్పుడు .. అంటే సీఎంగా ఉన్నప్పుడూ.. మాజీగా మారాక కూడా దీనిపై కేసీఆర్ స్పందించలేదు. కానీ లోలోపల కూతురు కోసం టెన్షన్ పడుతూనే ఉన్నారు. ఎన్నికల సమయంలో దాదాపు బహిరంగసభలు నిర్వహించారు కేసీఆర్. కానీ పల్లెత్తు మాట కూడా ఈ టాపిక్‌పై మాట్లాడలేదు. కనీసం బీజేపీ కక్ష పూరితంగా తన కూతురును కేసులో ఇరికించింది. అనే డైలాగ్ కూడా ఆయన నోటి నుంచి రాలేదు. నిజానికి ఈ అంశాన్ని తన పొలిటికల్ మైలేజ్‌కు వాడుకోవచ్చు.. కానీ అలా జరగలేదు. ఇప్పుడేమో ఏకంగా అరెస్ట్ చేసి జైల్లో వేసింది ఈడీ.. ఇప్పుడు కనీసం ఢిల్లీకి వెళ్లి పరామర్శించలేదు.అయితే దీనికి గల కారణాలు అనేకం కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ సర్కిల్స్‌లో అయితే ఓ ప్రచారం జోరుగా జరుగుతోంది. కవిత ఇలాంటి స్కామ్‌కు తెరలేపారన్న విషయం చాలా ఆలస్యంగా కేసీఆర్‌కు తెలిసిందన్న టాక్ వినిపిస్తోంది. సంతోష్‌రావు, కవిత డైరెక్షన్‌లోనే ఈ దందా కొనసాగినట్టు కథలు వినిపిస్తున్నాయి.అందుకే కేసీఆర్ కవితపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు ఎన్నికల ముందు ప్రచారం జరిగింది. మన తెలుగువారు మాములుగానే మహిళలు వ్యాపారాలు చేయడాన్ని డైజెస్ట్ చేసుకోలేరు. అలాంటిది కవిత ఇలాంటి లిక్కర్ దందాలో దిగడాన్ని కేసీఆర్ అస్సలు ఊహించలేదని టాక్. మేము ఈ విషయాలను కన్ఫర్మ్ చేయడం లేదు. జస్ట్ జరుగుతున్న ప్రచారాన్ని మీ ముందు పెడుతున్నాం అంతే. ఈ కారణంగానే కేసీఆర్ ఈ అంశంపై మౌనాన్ని పాటిస్తున్న కూతురుపై టెన్షన్ పడుతున్నారు అనేది క్లియర్.ఈడీ కావొచ్చు.. సీబీఐ కావొచ్చు.. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కింగ్‌పిన్ కవితే అంటున్నాయి. ఆధారాలు చూపిస్తున్నాయి. ఈ విషయాలను కోర్టు బలంగా నమ్ముతుంది కాబట్టే ఆమెకు బెయిల్ కూడా రావడం లేదు. ఈ టైంలో లాయర్లతో ఇది అయ్యే పనేనా అనే టాక్ నడుస్తోంది.మరీ బెయిల్ వస్తుందని కేటీఆర్ అంత ధీమాగా ఎలా ఉన్నారు..? అంటే వీరిద్దరు ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో కాళ్ల బేరానికి వచ్చినట్టు తెలుస్తోంది. కవితను ఎలాగైనా బయటికి తీసుకొచ్చేందుకు బీజేపీతో మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. బీజేపీ అగ్రనాయకత్వంతో లేదా వారి అనుచరులతో భేటీ అయ్యేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే ఢిల్లీలో మకాం వేసినట్టు హస్తినలో ప్రస్తుతం టాక్ వినిపిస్తోంది. ఢిల్లీలో బ్రదర్ బెయిల్ టెన్షన్.. ఫైనల్ గా పిల్లల కోసం కేసీఆర్ మనోవేదన కత్తి మీద సాములా నడుస్తోంది వ్యవహారం.

# రోజుకో మలుపు తిరుగుతున్న ట్రయాంగిల్ లవ్ స్టోరీ

హైదరాబాద్, నటుడు రాజ్‌తరుణ్ ప్రేమ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. పదేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నామని ఆరోపిస్తున్న ప్రియురాలు లావణ్య ఇప్పు?డు మరో షాకింగ్ న్యూస్ పోలీసులకు చెప్పారు. పదేళ్లుగా తాము గుట్టుగా కాపురం చేస్తున్నామని కొన్నేళ్ల క్రితం తనకు అబార్షన్ కూడా అయిందన్నారు. రాజ్‌తరుణ్ తనకు అబార్షన్ చేయించాడని ఆరోపించారు లావణ్య. ఇవాళ మరోసారి పోలీసులను కలిసిన లావణ్య... మరిన్ని వివరాలు అందజేశారు. పదేళ్ళుగా అన్విక పేరుతో కాపు చేస్తున్న రాజ్‌తరుణ్ తాను చాలా సార్లు విదేశాలకు వెళ్లినట్టు కూడా చెప్పుకొచ్చారు. ఆ పేరుతోనే విదేశాలకు వెళ్లినట్టు కూడా చెబుతున్నారు. అయితే మాల్వీ రాకతో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయని చెప్పారు లావణ్య. మాల్వీతో క్లోజ్‌గా ఉంటున్న రాజ్‌తరుణ్ తనను దూరం పెట్టాడని ఆరోపించారు. ఆ విషయంపై నిలదీయడంతోనే తనను దూరం పెట్టినట్టు చెబుతున్నారు లావణ్య. ఆమెను కలవడానికి తరచూ ముంబై వెళ్తున్నాడని ఆ విషయంపై ఇద్దరి మధ్య గొడవలు జరిగినట్టు వివరించారు. నార్సింగి పోలీసులను కలిసిన లావణ్య కొన్ని ఆధారాలు సమర్పించారు. ఫోన్ స్క్రీన్‌షాట్‌లు సహా కొన్ని డాక్యుమెంట్స్ ఇచ్చారని చెబుతున్నారు. లావణ్యపై కూడా నటి మాల్వీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిల్మ్‌నగర్ పీఎస్‌లో మాల్వీ కంప్లెయింట్ ఇచ్చారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తుందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. వేరే వాళ్లతో తనకు ఫోన్‌లు చేసి బెదిస్తోందని... అసభ్య పదజాలంతో తిట్టిస్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓ వైపు లావణ్య వరుస ఫిర్యాదులు ఆరోపణలు, మరోవైపు మాల్వీ కూడా ఫిర్యాదులు చేస్తోంది. కానీ ఇందులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్‌తరుణ్ మాత్రం సైలెంట్‌గా ఉంటున్నాడు. వివాదం తెరపైకి వచ్చిన రోజు ప్రెస్‌మీట్ పెట్టి అన్నింటికీ తన లాయర్ ద్వారా పోలీసులకు వివరిస్తానని చెప్పాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అసలు ఏం జరగనట్టు సైలెంట్‌గా ఉండిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# అస్సాంలో వరద బీభత్సం.. 92కు పెరిగిన మృతుల సంఖ్య

అస్సాం జూలై 11 ;అస్సాంలో వరద బీభత్సం కొనసాగుతోంది. ఈ వరదలు జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని అన్ని నదులు ప్రమాదకరస్థాయిని మించి ప్రవహించాయి. అయితే, ప్రస్తుతం వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రధాన నదులు, వాటి ఉపనదుల్లో నీటి మట్టం తగ్గుముఖం పట్టినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17.70 లక్షల మంది వరదలకు తీవ్ర ప్రభావితులయ్యారు. వరదల కారణంగా నిన్న ఒక్కరోజే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.అస్సాం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ప్రకారం.. మంగళవారం ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. కాచర్‌లో ఇద్దరు మరణించగా.. ధుబ్రి, ధేమాజీ, సౌత్ సల్మారా, నాగావ్, శివసాగర్ జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది వరదలు, కొండ చరియలు విరిగిపడటం, తుపానుల కారణంగా రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 92కు పెరిగింది. అందులో ఒక్క వరదల కారణంగానే 79 మంది ప్రాణాలు కోల్పోయారు.

వరదలకు 17.70 లక్షల మంది ప్రభావితం..



Assam Floods | వరదలకు అస్సాం అతలాకుతలం.. 92కు పెరిగిన మృతులు

వరదల కారణంగా శుక్రవారం నాటికి 27 జిల్లాల్లో 18.80 లక్షల మంది ప్రభావితం కాగా.. మంగళవారం నాటికి ఆ సంఖ్య 17.70 లక్షలకు తగ్గింది. 38,870.3 హెక్టార్ల సాగు భూములు ముంపునకు గురయ్యాయి. 3,54,045 జనాభా కలిగిన ధుబ్రి జిల్లా ఈ వరదలకు తీవ్రంగా ప్రభావితమైంది. ఆ తర్వాత కాచర్ (1,81,545 మంది జనాభా), శివసాగర్ (1,36,547), బార్‌పేట (1,16,074), గోలాఘాట్ (1,09,475) వరద ప్రభావానికి గురైనట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 48,021 మంది బాధితులు 507 సహాయ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. సుమారు 1,04,665 మందికి అధికారులు సహాయక సామగ్రిని అందించారు.

కజిరంగా పార్క్‌లో 159 వన్యప్రాణులు మృత్యువాత ప్రఖ్యాత కజిరంగా నేషనల్ పార్క్ ను ఇటీవలే కాలంలో ఎన్నడూ లేనివిధంగా వరదలు ముంచెత్తాయి. దీంతో మొత్తం 159 వన్యప్రాణులు మరణించాయి. 20 జంతువులు వరదలో కొట్టుకుపోయాయి. సుమారు 133 జంతువులను అధికారులు రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ వదరలకు రాష్ట్రంలో 13,66,829 జంతువులు ప్రభావితమయ్యాయి. వరదల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 94 రోడ్లు పూర్తిగా దెబ్బతినగా.. మూడు వంతెనలు కొట్టుకుపోయాయి. 26 ఇళ్లు, ఆరు కట్టలు కూడా దెబ్బతిన్నాయి. ఇక నిమతిఘాట్, తేజ్‌పూర్, గౌహతి, ధుబ్రి వద్ద బ్రహ్మపుత్ర నది ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తోంది.

# ట్రైన్ లో లైంగిక దాడికి యత్నం – మద్యం మత్తులో

## లైంగిక దాడికి యత్నించిన వ్యక్తి కూడా ట్రైన్ నుండి క్రింద పడిన వైనం

మిర్యాలగూడ: విశాఖ ఎక్స్ ప్రెస్ రైల్లో మద్యం మత్తులో ఓ యువకుడు ప్రయాణికు రాలిపై లైంగిక దాడికి యత్నించిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటన లో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. సికింద్రాబాద్ నుంచి భువనేశ్వర్ వెళ్లే విశాఖ ఎక్స్ప్రెస్ మంగళవారం రాత్రి 7గంటలకు మిర్యాలగూడ స్టేషన్కు చేరుకుంది. రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే రైలు వేగం తగ్గింది. అదే సమయంలో ఎస్–2 బోగీలో ప్రయాణిస్తున్న ఓ మహిళ వాష్రూమ్ నుంచి తన సీటు వద్దకు వెళ్తుండగా డోర్ వద్ద మద్యం మత్తులో ఉన్న ఒడిశాకు చెందిన బిశ్వాస్.. ఆమె నడుము పట్టుకుని కిందకు లాగాడు. ఈ క్రమంలో ప్రయాణికురాలు రైలు నుంచి కిందపడిపోయింది.కొద్ది దూరం వెళ్లిన తర్వాత బిశ్వాస్ కూడా రైలు నుంచి కిందపడ్డాడు. గాయ పడిన బాధితురాలు సమీపంలోని తండా వద్దకు నడుచుకుంటూ వెళ్లి స్థానికులకు విషయంచెప్పింది. వారు వెంటనే రైల్వేర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రైల్వే ఎస్ఐ పవన్ కుమార్రెడ్డి సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకొని మహిళను అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించారు.

# జిల్లా నాయకత్వం మేరకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తాం...

## మనలో మనకు భేదభిప్రాయాలు వద్దు....

## తెలియక అన్న మాటలను మేము వెనక్కి తీసుకుంటున్నాం...

మంత్రాలయం: జిల్లా నాయకత్వం మేరకు అందరం కలిసికట్టుగా పనిచేస్తామని జనసేన నాయకులు లోకేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కోసిగిలోని స్థానిక ఎస్ సి కమ్యూనిటీ హాల్లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాలుగు మండల నాయకులు అనుమేష్, రామాంజనేయులు, గణేష్, ఏసేబు, సత్య, వీరారెడ్డి,రమేష్, రాజు,హాజీ, మునిస్వామి మారెప్ప, తదితరులు మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి జనసేనలో కొంత అసంతృప్తి ఏర్పడింది. మా జనసేన నాయకులు లక్ష్మన్న పార్టీ ఆదేశాలు లేకుండా నియోజవర్గంలో మండల అధ్యక్ష కన్వీనర్లను నియమించారు. అందులో భాగంగా నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పార్టీ ఆదేశాలు లేకుండా మండల అధ్యక్ష కన్వీనర్లను ఎలా నియమిస్తావని హెచ్చరించడం జరిగింది. దానికి బదులుగా లక్ష్మన్న మా జనసేన నాయకులతో కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేయించారు. అది కాస్త పోలీస్ స్టేషన్ వరకు పోయింది. దానికి ఎస్ఐ గారు ఇరువర్గాలకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కు పిలిపించి సర్ది చెప్పడం జరిగింది. ఎస్ఐ గారి ఆదేశాలను అనుసరిస్తూ మేము అందరం కలిసికట్టుగా ఉండాలని నిర్ణయం తీసుకున్నాము. అందులో భాగంగా లోకేష్ మాట్లాడుతూ కొన్ని తెలియక చేసిన తప్పిదం వల్ల కొంతవరకు మా జనసేన నాయకులు ఇబ్బందులు పడ్డారు. కావున మేము కొన్ని అన్న మాటలను తప్పుగా భా విస్తూ వెనక్కి తీసుకుంటూ మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని వారన్నారు. అలాగే వీరారెడ్డి మాట్లాడుతూ లక్ష్మన్న చెప్పించడం ద్వారా నాకు తెలియక కొన్ని మాటలు అన్నాను దానికి మన జనసైనికులు అందరూ నన్ను క్షమిస్తారని ఆశిస్తూ ఇప్పటినుంచి మనమందరం కలిసికట్టుగా ఉందామన్నారు. కావున మంత్రాలయం నియోజవర్గంలో జనసేన కార్యకర్తకు చేయపరిచేది ఏమంటే మన నియోజవర్గంలో జనసేన వర్గ పోరు వద్దు రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు మంత్రాలయం నియోజవర్గంలో జనసేన ఇంచార్జి గా ఎవరిని నియమించిన మేమందరం కట్టుబడి ఉంటామని తెలియపరుస్తున్నాము. ఇంచార్జిని నియమించిన తర్వాత మండల అధ్యక్ష కన్వీనర్లను ఎవరిని నియమించిన వారితో కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, ఈరన్న ఆకాష్ శివలింగ ఉమేష్ ఈరన్న కేశవ్ సిద్దు అబ్దుల్ మల్లి మహబూబ్ దుర్గేష్ యోహాను ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ‘తలా ఫర్ ఏ రీజన్’.. ఆ ట్రెండ్‌లో తనే ముందున్నానంటున్న యువ ఓపెనర్



ఐపీఎల్ జరుగుతున్నప్పుడు గానీ భారత క్రికెట్‌లో ధోనీ పేరు వచ్చినప్పుడు గానీ అతడి అభిమానుల నోటి నుంచి వినిపించే మాట ‘తలా ఫర్ ఏ రీజన్’ .
గత ఐపీఎల్ ఎడిషన్‌లో అయితే ధోనీ చెన్నై అభిమానులకు ఇదొక మంత్రం. సీఎస్‌కే మ్యాచ్ ఉన్నప్పుడల్లా సోషల్ మీడియాలో ఇది ట్రెండ్ అయ్యేది. ఇటీవలే భారత్ పదేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఐసీసీ ట్రోఫీ నెగ్గినా ధోనీ అభిమానులు ‘ఎక్స్’లో ఈ తలా ఫర్ ఏ రీజన్ ను ట్రెండ్ చేశారు. అయితే తాజాగా దీనిపై చెన్నై సూపర్ కింగ్స్ సారథి, ప్రస్తుతం జింబాబ్వేలో ఉన్న భారత యువ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ ఆసక్తికర పోస్టు పెట్టాడు.
తన టీ20 అరంగేట్రం నాటి క్యాప్ (88)ను ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. ‘ట్రెండ్‌లో నేనే ముందున్నాను’ అని రాసుకొచ్చాడు. అంతేగాక తన క్యాప్ నెంబర్ 88లో 7వ నెంబర్ ఎలా వస్తుందో వివరంగా వెల్లడించాడు. 8o8=16 అయితే 1o6=7 అవుతుందని.. తలా ఫర్ ఏ రీజన్ అని పోస్టులో రాసుకొచ్చాడు. ఇందుకు సంబంధించిన ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.
27 ఏండ్ల ఈ యువ ఆటగాడు జింబాబ్వే పర్యటనలో నిలకడగా రాణిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో విఫలమైనా తర్వాత రెండు మ్యాచ్‌లలోనూ అదరగొట్టాడు. రెండో టీ20లో 47 బంతుల్లోనే 77 పరుగులు చేసిన రుతురాజ్.. బుధవారం ముగిసిన మూడో టీ20లో 28 బంతుల్లోనే 49 పరుగులు చేసి భారత్ భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. మూడు ఇన్నింగ్స్‌లలో కలిసి 133 రన్స్ చేసిన రుతురాజ్.. త్వరలో జరుగబోయే శ్రీలంక సిరీస్‌లోనూ మెరిస్తే భారత జట్టులో అతడి స్థానాన్ని సుస్థిరం చేసుకున్నట్టే. టీ20లలో కోహ్లీ ఆడే 3వ స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్న రుతురాజ్.. కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతూ భారత బ్యాటింగ్‌కు వెన్నెముకగా నిలుస్తున్నాడు.

# పాకిస్థాన్‌కు వెళ్లబోనన్న ఇండియా.. దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ !



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీలో పాల్గొనేందుకు ఇండియన్ జట్టు పాకిస్థాన్‌కు వెళ్లబోదని బీసీసీఐ వర్గాల ద్వారా వెల్లడవుతోంది. దీంతో ఆ టోర్నీ వేదికను మార్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దుబాయ్ లేదా శ్రీలంకలో ఆ టోర్నీని నిర్వహించనున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను మార్చాలని ఐసీసీని బీసీసీఐ కోరనున్నట్లు కొన్ని మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి.
ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు వచ్చే ఏడాది పాకిస్థాన్ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్నది. 8 జట్లతో కూడిన టోర్నీ షెడ్యూల్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు త్వరలో ఖరారు చేయనున్నది. లాహోర్‌లో ఏడు మ్యాచ్‌లు, రావల్పిండిలో అయిదు, కరాచీలో మూడు మ్యాచ్‌లు నిర్వహించేందుకు పీసీబీ ప్లాన్ వేసింది. ఇండియా, పాకిస్థాన్ మధ్య హై వోల్టేజీ మ్యాచ్‌ను మార్చి ఒకటో తేదీన లాహోర్‌లో నిర్వహించాలని అనుకున్నారు. కానీ పాకిస్థాన్ వెళ్లేందుకు బీసీసీఐ సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో చివరిసారి 2008లో భారత్ టూర్ చేసింది. గడిచిన 16 ఏళ్లలో కేవలం ఒక్కసారి మాత్రమే రెండు జట్లు ద్వైపాక్షిక సిరీస్‌ను ఆడాయి. 2012-13లో చివరిసారి ఈ రెండు జట్ల మధ్య క్రికెట్ సిరీస్ జరిగింది. నిజానికి గత ఏడాది పాకిస్థాన్‌లో జరగాల్సి ఉన్న ఆసియాకప్‌లో ఆడేందుకు ఇండియా వెళ్లేందుకు సిద్ధమైంది. కానీ భద్రతా కారణాల దృష్ట్యా ఆ టోర్నీని పాకిస్థాన్ నుంచి మార్చేశారు. శ్రీలంకలో ఆ టోర్నీ నిర్వహించారు. పాక్ వెళ్లేందుకు ఇండియా వ్యతిరేకించినా.. 2023లో జరిగిన వన్డే వరల్డ్‌కప్‌లో పాల్గొనేందుకు పాకిస్థాన్ మాత్రం ఇండియా వచ్చింది. హైదరాబాద్, అహ్మదాబాద్, చెన్నై, బెంగుళూరు, కోల్‌కతా వేదికల్లో ఆ జట్టు మ్యాచ్‌లు ఆడింది.

# కోహ్లీ సైడ్‌లైన్.. ఫ్యూచర్ కెప్టెన్‌తో సంప్రదింపులు.. గంభీర్ ఎంపికపై ట్విస్టులెన్నో!



రాహుల్ ద్రావిడ్ వారసుడిగా భారత క్రికెట్ జట్టు హెడ్‌కోచ్ బాధ్యతలు అందుకున్న గౌతం గంభీర్‌పై భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భారీ ఆశలే పెట్టుకుంది.
రాబోయే రోజుల్లో ఐసీసీ నిర్వహించే కీలక టోర్నీలు ముందున్న నేపథ్యంలో జట్టుకు గౌతీ మెరుగైన ఫలితాలతో పాటు ట్రోఫీలు తీసుకొస్తాడని బీసీసీఐ గంపెడాశతో ఉంది. ఇందులో భాగంగానే అతడికి నచ్చిన కోచింగ్ సిబ్బందిని నియమించుకునే స్వేచ్ఛనిచ్చింది. అయితే గంభీర్ ఎంపిక తర్వాత భారత క్రికెట్‌లో జరుగుతున్న ఏకైక చర్చ అసలు కోహ్లీతో హెడ్‌కోచ్ ఎలా నెట్టుకొస్తాడు? అనేదే.
గంభీర్-కోహ్లీ మధ్య విభేదాలున్నాయన్నది జగమెరిగిన సత్యం. ఈ ఇద్దరూ ఐపీఎల్ సందర్భంగా గతంలో పలుమార్లు ఢీ అంటే ఢీ అనుకున్నారు. దీంతో గంభీర్ కోచ్‌గా ఎంపిక కాగానే జట్టులో కోహ్లీ పరిస్థితేంటి? అన్న వాదన మొదలైంది. గత ఐపీఎల్‌లో ఈ ఇద్దరూ కౌగిలించుకుని స్నేహభావం చాటుకున్నా అదంతా కెమెరాల కోసమేనని క్రికెట్ విశ్లేషకులు భావించారు. ఇదిలాఉండగా తాజాగా వెలువడుతున్న నివేదికల ప్రకారం.. గంభీర్‌ను కోచ్‌గా నియమిస్తున్న విషయాన్ని బీసీసీఐ మాటమాత్రానికైనా జట్టులో సీనియర్ ఆటగాడిగా ఉన్న కోహ్లీకి చెప్పలేదంట. అయితే ప్రస్తుత సారథి రోహిత్ శర్మతో పాటు భావి సారథిగా భావిస్తున్న హార్దిక్ పాండ్యాకు మాత్రం దీనిగురించి సమాచారం అందించినట్టు బోర్డు వర్గాలు చెబుతున్నాయి.
కోహ్లీ ఇదివరకే టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించగా వచ్చే ఏడాది జరిగే ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తర్వాత వన్డేలు కూడా ఆడతాడో లేదోనన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఒక్క టెస్టులలో మాత్రం కోహ్లీ ఇంకా చాలాకాలంపాటు కొనసాగే అవకాశముంది. దీంతో బీసీసీఐ కూడా భవిష్యత్ టోర్నీల నేపథ్యంలో కోహ్లీకి అంత ప్రాముఖ్యత ఇవ్వడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. కోహ్లీ, రోహిత్ స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లను తీర్చిదిద్దడం, 2026 టీ20 వరల్డ్ కప్, 2027 వన్డే వరల్డ్ కప్ నాటికి బలమైన జట్టును తయారుచేయడం వంటి దీర్ఘకాలిక ప్రణాళికలతో ఉన్న బీసీసీఐ.. ఈ విషయాన్ని లైట్ తీసుకున్నట్టు తెలుస్తోంది.

# ఫ్రాన్స్‌కు షాకిచ్చిన స్పెయిన్.. 12 ఏండ్ల తర్వాత యూరో కప్ ఫైనల్‌కు



మునిచ్: యూరో కప్‌లో టైటిల్ ఫేవరేట్లుగా ఉన్న ఫ్రాన్స్‌కు తొలి సెమీస్‌లో స్పెయిన్ ఊహించని షాకిచ్చింది. టోర్నీ ఆరంభం నుంచి అద్భుత ప్రదర్శనతో అసలు ఓటమన్నదే లేకుండా సెమీస్ చేరిన స్పెయిన్.. 2-1తో ఫ్రాన్స్‌ను చిత్తుచేసి 12 ఏండ్ల (2012లో చివరిసారి) తర్వాత యూరో కప్ ఫైనల్‌కు చేరింది. ఆట మొదలయ్యాక 9వ నిమిషంలోనే ఫ్రాన్స్ కోలో మువానీ తొలి గోల్ కొట్టి ఆ జట్టును ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ స్పెయిన్ తరఫున 16 ఏండ్ల కుర్రాడు లమీన్ యమాల్ 21వ నిమిషంలో గోల్ కొట్టి స్కోరు సమం చేశాడు. యమాల్ కొట్టిన ఈ గోల్‌తో అతడు ఈ టోర్నీలో అత్యంత పిన్నవయసులో గోల్ చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డులకెక్కాడు. అదే ఊపులో స్పెయిన్‌కు 25వ నిమిషంలో డానీ ఒల్మో గోల్ చేశాడు. ఆ తర్వాత ఫ్రాన్స్ ఎంత ప్రయత్నించినా స్పెయిన్ గోల్ చేసే అవకాశమివ్వలేదు. నెదర్లాండ్స్-ఇంగ్లండ్ మధ్య జరిగే రెండో సెమీస్‌లో విజేతతో స్పెయిన్ టైటిల్ పోరులో తలపడనుంది.

కోపా అమెరికా ఫైనల్‌లో అర్జెంటీనా

యూరో కప్‌తో సమాంతరంగా జరుగుతున్న కోపా అమెరికా టోర్నీలో అర్జెంటీనా ఫైనల్‌కు దూసుకెళ్లింది. బుధవారం జరిగిన తొలి సెమీస్‌లో అర్జెంటీనా 2-0తో కెనడాను ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆ జట్టు తరఫున జులియన్ (22వ నిమిషంలో), లియోనల్ మెస్సీ (51వ నిమిషంలో) తలా ఓ గోల్ చేశారు.

# వినయ్ కుమార్ కాదు.. బౌలింగ్ కోచ్ రేసులో జహీర్ ఖాన్



ముంబై: భారత క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా గౌతం గంభీర్‌ను నియమించారు. అయితే ద్రావిడ్ నిష్క్రమణతో.. అతని సపోర్టు స్టాఫ్ కూడా మారింది. దీంతో ఇప్పుడు గంభీర్ ఎవర్ని తన సపోర్టు టీమ్‌గా ఎంచుకుంటారన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.
బౌలింగ్ కోచ్ బాధ్యతల నుంచి పారస్ మాంబ్రే తప్పుకోవడంతో.. అతని స్థానంలో వినయ్‌కుమార్‌ను తీసుకోవాలని గంభీర్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ బీసీసీఐ నివేదిక ప్రకారం మాత్రం .. బౌలింగ్ కోచ్ రేసులో జహీర్ ఖాన్(%ఘ్పష్టవవతీ ఖష్ఘుఅ%), లక్ష్మీపతి బాలాజీ ఉన్నట్లు తెలుస్తోంది. వినయ్‌కుమార్‌ను బౌలింగ్ కోచ్‌గా నియమించేందుకు బీసీసీఐ ఆసక్తిగా లేనట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. జహీర్ ఖాన్, బాలాజీల్లో ఎవర్ని ఎంపిక చేస్తారన్న ఉత్కంఠ ఉన్నది. అయితే జహీర్ ఖాన్ ఇప్పటి వరకు 92 టెస్టుల్లో 311 వికెట్లు తీసుకున్నాడు. భారత జట్టు తరపున అన్ని ఫార్మాట్లలో జహీర్ ఇప్పటి వరకు 610 వికెట్లు తీసుకున్నాడు. ఇక మరో బౌలర్ బాలాజీ.. ఇండియా తరపున కేవలం 8 టెస్టులు మాత్రమే ఆడాడు. వాటిల్లో 27 వికెట్లు తీశాడతను.
గంభీర్‌ను హెడ్ కోచ్‌గా నియమించిన విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి జే షా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. గంభీర్‌పై తనకు పూర్తి నమ్మకం ఉన్నట్లు బీసీసీఐ కార్యదర్శి తెలిపారు.

# భారత్ ఘన విజయం.. సిరీస్‌లో ముందంజ



జింబాబ్వే పర్యటనలో యువ భారత్ వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఆతిథ్య జట్టుతో హరారే వేదికగా జరిగిన మూడో టీ20లో 23 పరుగుల తేడాతో గెలుపొందింది.
భారత్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే 159-6 వద్దే ఆగిపోయింది. ఆ జట్టులో డియోన్ మైయర్స్ (49 బంతుల్లో 65 నాటౌట్, 7 ఫోర్లు, 1 సిక్సర్), క్లైవ్ మదండె (26 బంతుల్లో 37, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) రాణించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ (3-15), అవేశ్ ఖాన్ (2-39) రాణించారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1తో ముందంజ వేసింది. వాషింగ్టన్ సుందర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.
భారీ ఛేదనలో జింబాబ్వేకు రెండో ఓవర్లోనే షాక్ తగిలింది. అవేశ్ ఖాన్ వేసిన ఆ ఓవర్లో ఓపెనర్ వెస్లీ మద్వెరె (1) అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చాడు. మరుమని (13)ని ఖలీల్ అహ్మద్ 3వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదకర బ్రియాన్ బెన్నెట్ (4)ను అవేశ్ ఖాన్ ఔట్ చేయగా కెప్టెన్ సికందర్ రజా (15) మరోసారి విఫలమయ్యాడు. జొనాథన్ క్యాంప్‌బెల్ (1) నిరాశపరిచాడు. ఈ రెండు వికెట్లూ సుందర్ ఖాతాలోకే వెళ్లాయి. భారత బౌలర్ల ధాటికి జింబాబ్వే 7 ఓవర్లకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

ఆదుకున్న మైయర్స్, క్లైవ్

39 పరుగులకే 5 వికెట్లు నష్టపోయిన జింబాబ్వేను మైయర్స్, క్లైవ్ ఆదుకున్నారు. ఈ ఇద్దరూ భారత బౌలర్లను సమర్థంగా అడ్డుకున్నారు. వేగంగా ఆడకపోయినా వికెట్లను కాపాడుకున్నారు. ఐదో వికెట్‌కు 77 పరుగులు జోడించిన ఈ జోడీని ఎట్టకేలకు సుందర్ విడదీశాడు. 17వ ఓవర్లో క్లైవ్ రింకూ సింగ్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాత జింబాబ్వే బ్యాటర్ల పోరాటం ఆ జట్టు ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించింది. అంతకుముందు ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (66), రుతురాజ్ గైక్వాడ్ (49), యశస్వీ జైస్వాల్ (36) రాణించారు. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 ఈనెల 13న (శనివారం) ఇదే వేదికపై జరుగనుంది.

# నెదర్లాండ్స్ ఔట్.. స్పెయిన్ తో అమీతుమీ తేల్చుకోనున్న ఇంగ్లండ్



జర్మనీ వేదికగా నాలుగు వారాలుగా ఫుట్బాల్ ప్రేక్షకులను అలరిస్తున్న యూరో కప్ లో టైటిల్ పోరుకు వేళైంది. తొలి సెమీస్ లో ఫ్రాన్స్ ను స్పెయిన్ మట్టికరిపించగా గురువారం ఉదయం జరిగిన రెండో సెమీస్ లో ఇంగ్లండ్ 2-1తో నెదర్లాండ్స్ ను ఓడించి ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్ తరఫున జేవీ సిమన్స్ 7వ నిమిషంలోనే గోల్ చేసి డచ్ జట్టును ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ ఇంగ్లండ్ త్వరగానే పుంజుకుంది. 18వ నిమిషంలో వచ్చిన పెనాల్టీ అవకాశాన్ని హ్యారీ కేన్ సద్వినియోగం చేసుకుని ఆ జట్టుకు తొలి గోల్ అందించాడు . ఆ తర్వాత ఇరు జట్లూ గోల్ కోసం తీవ్రంగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు చేయలేదు. ఇక ఆట ముగుస్తుందనగా 90వ నిమిషంలో ఓలీ వాట్కిన్స్ గోల్ చేసి ఇంగ్లండ్ ను యూరో కప్ ఫైనల్ చేర్చాడు. ఫైనల్ చేరిన స్పెయిన్, ఇంగ్లండ్ శుక్రవారం టైటిల్ పోరులో తలపడనున్నాయి. 12 ఏండ్ల తర్వాత యూరో కప్ ఫైనల్ చేరిన స్పెయిన్ టైటిల్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉండగా ఇంగ్లండ్ సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యూరో చాంపియన్ గా నిలవాలని భావిస్తోంది.

కోపా అమెరికా ఫైనల్లో కొలంబియా

యూరో కప్ తో సమాంతరంగా జరుగుతున్న కోపా అమెరికా టోర్నీలో కొలంబియా జట్టు ఫైనల్ చేరింది. నేటి ఉదయం ఛార్లెంట్ లోని బ్యాంక్ ఆఫ్ అమెరికా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో కొలంబియా 1-0తో ఉరుగ్వేను ఓడించి ఫైనల్లో అర్జెంటీనాను ఢీకొనేందుకు సిద్ధమైంది. ఈ ఇరుజట్ల మధ్య సోమవారం (జులై 15న) జరుగనుంది. మూడో స్థానం కోసం ఉరుగ్వే, కెనడా తలపడనున్నాయి. కాగా కొలంబియాతో మ్యాచ్ ఓడిపోయాక పలువురు ఉరుగ్వే ఆటగాళ్లు ప్రత్యర్థి జట్టు అభిమానులపై దాడికి దిగారు.

## శభాష్ సిరాజ్

హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌లో చారిత్రక విజయం సాధించిన భారత జట్టులో సభ్యుడైన హైదరాబాదీ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్‌పై ప్రశంసల వర్షం కురుస్తూనే ఉన్నది. అంతర్జాతీయ వేదికపై రాష్ట్ర ఖ్యాతిని ఇనుడింపజేసిన సిరాజ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యమంత్రిని సిరాజ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా సిరాజ్‌ను సీఎంఘనంగా సన్మానించారు. ‘అంతర్జాతీయ క్రికెట్‌లో అతను అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. ప్రస్తుతం అత్యున్నత క్రికెటర్ల సరసన సిరాజ్ నిలిచాడు’ అని ప్రశంసించాడు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉద్యోగంతో పాటు ఇంటి స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించారు.

# భారత కోచ్‌గా గంభీర్.. బీసీసీఐ అధికారిక ప్రకటన



శ్రీలంక సిరీస్‌తో బాధ్యతల స్వీకరణ

ముంబై: భారత క్రికెట్‌లో గౌతం గంభీర్ శకం మొదలైంది. జాతీయ పురుషుల సీనియర్ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్‌గా గంభీర్‌ను నియమిస్తున్నట్టు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం ఓ ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపింది. ఇటీవలే ముగిసిన టీ20 ప్రపంచకప్‌తో మాజీ కోచ్ రాహుల్ ద్రావిడ్ పదవీకాలం ముగియడంతో గంభీర్‌కు ఆ బాధ్యతలను అప్పగిస్తున్నట్టు అందులో పేర్కొంది. అశోక్ మల్హోత్రా ఆధ్వర్యంలోని అడ్వైజరీ కమిటీ సూచన మేరకు గంభీర్‌ను ద్రావిడ్ వారసుడిగా ప్రకటించింది. వాస్తవానికి ఐపీఎల్-17 ఫైనల్ ముగిసిన వెంటనే హెడ్‌కోచ్ రేసులో గంభీర్ పేరు ప్రధానంగా వినిపించినా జీతభత్యాలు, సహాయక కోచింగ్ సిబ్బంది, ఇతర అంశాలపై చర్చలతో అధికారిక ప్రకటన ఆలస్యమైనట్టు బోర్డు వర్గాల సమాచారం.
ద్రావిడ్ హయాంలో భారత జట్టు మూడు ఫార్మాట్లలోనూ అప్రతిహత విజయాలతో ప్రపంచ క్రికెట్‌ను శాసించిందని, ఆ వారసత్వాన్ని గంభీర్ మరింత ముందుకు తీసుకెళ్తాడని బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా అన్నారు. ఇక ప్రధాన కోచ్‌గా నియమితుడైన గంభీర్‌కు మొదటి పరీక్ష ఈ నెల 27 నుంచి శ్రీలంకతో జరుగబోయే పరిమిత ఓవర్ల సిరీస్‌తో మొదలవనుంది. 2004 నుంచి 2016 దాకా టీమ్‌ఇండియాకు 58 టెస్టులు, 147 వన్డేలు, 37 టీ20లలో ప్రాతినిధ్యం వహించిన గంభీర్.. భారత జట్టు 2007లో గెలిచిన టీ20 ప్రపంచకప్, 2011లో నెగ్గిన వన్డే వరల్డ్ కప్ విజయాలలో కీలకపాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు సారథిగా 2012, 2014లలో ట్రోఫీని అందించాడు. ఆటగాడిగా క్రికెట్‌కు వీడ్కోలు పలికాక రాజకీయాల్లోకి వెళ్లిన గంభీర్.. గత ఎన్నికలలో వాటికి దూరంగా ఉన్నాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌కు రెండేండ్ల పాటు మెంటార్‌గా వ్యవహరించిన గౌతీ.. ఈ ఏడాది మార్చి-మే మధ్య జరిగిన ఎడిషన్‌లో కేకేఆర్‌కు మెంటార్‌గా వచ్చి పదేండ్ల తర్వాత కోల్‌కతాకు ట్రోఫీని అందించడంలో సఫలీకృతుడై బీసీసీఐ దృష్టిలో పడ్డాడు. రానున్న రోజుల్లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ వంటి కీలక టోర్నీలున్న నేపథ్యంలో ‘మెన్ ఇన్ బ్లూ’ను గంభీర్ ఏ మేరకు విజయవంతంగా నడిపిస్తాడనేది ఆసక్తికరం.

దూకుడు మంత్రం పనిచేసేనా?

భారత క్రికెట్‌లో కోహ్లీ కంటే మునుపే దూకుడుకు మారుపేరుగా నిలిచిన గంభీర్ మైదానం లోపల, వెలుపల అగ్రెసివ్‌గా ఉంటాడు. ముక్కుసూటిగా మాట్లాడే అతడి వ్యవహార శైలి కారణంగా గంభీర్ పలుమార్లు విమర్శలు సైతం ఎదుర్కొన్నాడు. అయితే రోహిత్, కోహ్లీ, జడేజా వంటి దిగ్గజాలు కెరీర్ చరమాంకంలో ఉన్న దశలో వారి స్థానాలను భర్తీ చేసే యువ ఆటగాళ్లను తయారుచేయడం గంభీర్‌కు కత్తిమీద సామే. ‘భారతదేశమే నా గుర్తింపు. నా దేశానికి సేవ చేయడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. గతంలో నేను మరో క్యాప్ (రాజకీయాల్లోకి వెళ్లడాన్ని ఉద్దేశిస్తూ) ధరించినా మళ్లీ సొంతగూటికి రావడం సంతోషంగా ఉంది. నీలం రంగు జెర్సీ ధరించిన ఆటగాళ్లు 140 కోట్ల భారతీయుల ఆశలు మోస్తున్నారు. వాళ్ల కలల్ని నిజం చేస్తూ ప్రతి భారతీయుడు గర్వించేలా చేయడమే నా ముందున్న లక్ష్యం’

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**